


www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

ఆదివారం ఫిబ్రవరి 25,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుమాఘ మాసం - బహళ పక్షంతిథి:పాడ్యమి రా7.15 వరకువారం:ఆదివారం(భానువాసరే) నక్షత్రం:పుబ్బ రా12.19 వరకు యోగం:సుకర్మ ము1.53 వరకుకరణం:కౌలువ రా7.15 వరకు తదుపరి తైతుల తె6.13 వరకువర్జ్యం:ఉ6.36 - 8.23దుర్ముహూర్తము:సా4.28 - .14అమృతకాలం:సా5.13 - 7.00రాహుకాలం:సా4.30 - 6.00యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 151 వైఎస్ఆర్/కడప ఆదివారం 25 ఫిబ్రవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 151 YSR/KADAPA Sunday, 25 February 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్ ఖరారు

అమరావతి ఫిబ్రవరి 24 (తరణం బ్యూరో)ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 26వ తేదీన కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. శుక్రవారం ఈ మేరకు పర్యటన షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది.వివరాలు ఇలా.. 26వ తేదీన గన్నవరం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమానంలో బయలుదేరి ఉదయం 9.35 గంటలకు తిరుపతి జిల్లా రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 9.45కి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.25 గంటలకు కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలం రాజుపేట వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు.10.30 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి 10.40 గంటలకు రాజుపేట గ్రామ సమీపంలో హంద్రీ-నీవా కాలువ వద్దకు చేరుకుంటారు. అక్కడ పూజలు నిర్వహించి కాలువలో నీటిని విడుదల చేస్తారు.అనంతరం రోడ్డు మార్గంలో బయలుదేరి 11 గంటలకు హెలీప్యాడ్‌కు చేరుకుంటారు 11.05 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 11.15 గంటలకు శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లె చేరుకుంటారు.11.25 గంటలకు గ్రామం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొంటారు మధ్యాహ్నం 1.10 గంటలకు సభాస్థలి నుంచి హెలీప్యాడ్‌కు చేరుకుని, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడుతారు. 2.20 గంటలకు



హెలీకాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 3 గంటలకు తిరుపతి జిల్లా రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకుని విమానంలో గన్నవరానికి తిరుగుప్రయాణమవుతారు.

# తెదేపా, జనసేన అభ్యర్థుల తొలి జాబితా విడుదల




అమరావతి ఫిబ్రవరి 24 (తరణం బ్యూరో) : తెలుగుదేశం , జనసేన పార్టీ ల తరఫున శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది.తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తొలి విడతగా 94 చోట్ల పోటీ చేసే తెదేపా అభ్యర్థుల పేర్లను చంద్రబాబు వెల్లడించారు. పొత్తులో భాగంగా జనసేన 24 అసెంబ్లీ స్థానాలు, 3 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇందులో 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ ప్రకటించారు.తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ హిందూపురం, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తుండగా, జనసేన ముఖ్య నేత నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి బరిలో నిలబడ్డారు.జనసేన అభ్యర్థులు..నెల్లిమర్ల- లోకం మాధవి అనకాపల్లి- కొణతాల రామకృష్ణ రాజానగరం- బత్తుల బలరామకృష్ణ కాకినాడ రూరల్- పంతం నానాజీ తెనాలి- నాదెండ్ల మనోహర్ తెదేపా అభ్యర్థుల జాబితా..ఇచ్ఛాపురం- బెందాళం అశోక్ టెక్కలి-అచ్చెన్నాయుడు ఆమదాలవలస-కూన రవికుమార్ రాజాం-కోండ్రు మురళి కురుపాం - తొయ్యక జగదీశ్వరి పార్వతీపురం - విజయ్ బోనెల సాలూరు - గుమ్మడి సంధ్యారాణి బొబ్బిలి-ఆర్ఎస్‌వీకేకే రంగారావు (బేబి నాయన)గజపతినగరం - కొండపల్లి శ్రీనివాస్ విజయనగరం - అదితి గజపతిరాజు విశాఖ ఈస్ట్ - వెలగపూడి రామకృష్ణబాబు విశాఖ వెస్ట్ - పీజీవీఆర్ నాయుడు అరకు - సియ్యారి దొన్ను దొరపాయకరావుపేట - వంగలపూడి అనిత నర్సీపట్నం - చింతకాయల అయ్యన్నపాత్రుడుతుని-యనమల దివ్య పెద్దాపురం - నిమ్మకాయల చినరాజప్ప అనపర్తి - నల్లిమిల్లి రామకృష్ణ రెడ్డి ముమ్మిడివరం - దాట్ల సుబ్బరాజు పి.గన్నవరం - రాజేశ్ కుమార్ కొత్తపేట - బండారు సత్యానంద రావు మండపేట - జోగేశ్వరరావు రాజమండ్రి సిటీ - ఆదిరెడ్డి వాసు జగ్గంపేట - జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) ఆచంట - పితాని సత్యనారాయణ పాలకొల్లు - నిమ్మల రామానాయుడు ఉండి - మంతెన రామరాజు తణుకు - అరిమిల్లి రాధాకృష్ణ ఏలూరు - బడేటి రాధాకృష్ణ చింతలపూడి - సోంగ రోషన్ తిరువూరు - కొలికపూడి శ్రీనివాస్ నూజివీడు - కొలుసు పార్థసారథి గన్నవరం - యార్లగడ్డ వెంకట్రావు గుడివాడ - వెనిగండ్ల రాము పెడన - కాగిత కృష్ణ ప్రసాద్ మచిలీపట్నం - కొల్లు రవీంద్ర పామర్రు - వర్ల కుమార రాజ విజయవాడ సెంట్రల్ - బోండ ఉమ విజయవాడ ఈస్ట్ - గద్దె రామ్మోహన రావు నందిగామ - తంగిరాల సౌమ్య జగ్గయ్యపేట - శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యతాడికొండ - తెనాలి శ్రవణ్ కుమార్ మంగళగిరి - నారా లోకేశ్ పొన్నూరు - ధూళిపాళ్ల నరేంద్ర వేమూరు(ఎస్సీ) - నక్కా ఆనంద్‌బాబురేపల్లె - అనగాని సత్యప్రసాద్ బాపట్ల - వి.నరేంద్ర వర్మ ప్రత్తిపాడు(ఎస్సీ) - బూర్ల రామాంజినేయులు చిలకలూరిపేట - ప్రత్తిపాటి పుల్లారావు సత్తెనపల్లి - కన్నా లక్ష్మీనారాయణవినుకొండ - జీవీ ఆంజనేయులు మాచర్ల - జూలకంటి బ్రహ్మానందరెడ్డి యర్రగొండపాలెం (ఎస్సీ) - గూడూరి ఎరిక్సన్ బాబు పర్చూరు - ఏలూరి సాంబశివరావు అద్దంకి - గొట్టిపాటి రవికుమార్ సంతనూతలపాడు (ఎస్సీ) - బొమ్మాజి నిరంజన్ విజయ్‌కుమార్ ఒంగోలు - దామచర్ల జనార్దనరావు కొండపి - డోలా బాల వీరాంజనేయస్వామి కనిగిరి - ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

కావలి - కావ్య కృష్ణారెడ్డి నెల్లూరు సిటీ - పి. నారాయణ నెల్లూరు రూరల్ - కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గూడూరు (ఎస్సీ) - పాశం సునీల్‌కుమార్ సూళ్లూరుపేట (ఎస్సీ) - నెలవేల విజయశ్రీఉదయగిరి - కాకర్ల సురేశ్ కడప - మాధవిరెడ్డి రాయచోటి - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిపులివెందుల- మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి మైదుకూరు - పుట్టా సుధాకర్ యాదవ్ ఆళ్లగడ్డ - భూమా అఖిలప్రియ శ్రీశైలం - బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కర్నూలు - టీజీ భరత్ పాణ్యం - గౌరు చరితా రెడ్డి నంద్యాల - ఎన్ఎండీ ఫరూక్ బనగానపల్లి - బీసీ జనార్దనరెడ్డి డోన్ - కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి పత్తికొండ - కేఈ శ్యాంబాబు కోడుమూరు - బొగ్గుల దస్తగిరి రాయదుర్గం - కాలవ శ్రీనివాసులు ఉరవకొండ - పయ్యావుల కేశవ్ తాడిపత్రి - జేసీ అస్మిత్ రెడ్డి శింగనమల (ఎస్సీ) - బండారు శ్రావణి శ్రీ కల్యాణదుర్గం - అమిలినేని సురేంద్రబాబు రాప్తాడు - పరిటాల సునీత మడకశిర (ఎస్సీ) - ఎం.ఈ. సునీల్‌కుమార్ హిందూపురం - నందమూరి బాలకృష్ణపెనుకొండ - సవిత తంబళ్లపల్లె - జయచంద్రారెడ్డి పీలేరు - నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డినగరి - గాలి భానుప్రకాశ్ గంగాధర నెల్లూరు (ఎస్సీ) - డాక్టర్ వీఎం. థామస్ చిత్తూరు - గురజాల జగన్ మోహన్ పలమనేరు - ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి కుప్పం - నారా చంద్రబాబు నాయుడు

# ఆప్, కాంగ్రెస్‌ల సీట్ షేరింగ్.. ఎవరికెన్ని సీట్లంటే..




ఢిల్లీ: ఫిబ్రవరి 24 (తరణం బ్యూరో)ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ(ఆప్)ల మధ్య సీట్ల పంపిణీ ఖాయమైంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి.ఈ మేరకు రెండు పార్టీల మధ్య సీట్ల పంపకం కూడా పూర్తయిందని ఆ పార్టీ నేతలు శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. పొత్తులో భాగంగా ఢిల్లీలోని 7 సీట్లలో నాలుగింటిలో ఆప్, మూడింటిలో కాంగ్రెస్ పోటీ చేయనుంది.న్యూఢిల్లీ, దక్షిణ ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, తూర్పు ఢిల్లీల్లో ఆప్ పోటీ చేయనుండగా చాందినీ చౌక్, నార్త్ ఈస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేయనున్నారు. 2014,2019 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా బీజేపీ ఢిల్లీలోని మొత్తం ఏడు సీట్లను కైవసం చేసుకోవడం విశేషం. కేవలం ఢిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కొన్ని సీట్లను ఆప్‌కు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఓకే చెప్పింది.ఇందులో భాగంగా హర్యానాలో ఒకటి, గుజరాత్‌లో రెండు సీట్ల నుంచి కూడా పొత్తులో భాగంగా ఆప్‌కు కాంగ్రెస్ ఆఫర్ చేసింది. ఈ వారంలోనే ఇండియా కూటమిలోని మరో ప్రధాన పార్టీ సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)తో కాంగ్రెస్ సీట్ల పంపకం ఖరారైన విషయం తెలిసిందే. పొత్తులో భాగంగా యూపీలో ఎస్పీ 63, కాంగ్రెస్ 17 చోట్ల పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. అయితే కూటమిలోని మరో పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్ మాత్రం పశ్చిమబెంగాల్‌లోని మొత్తం 42 సీట్లలో తామే పోటీ చేస్తామని చెబుతుండడం ఇండియా కూటమి నేతలను కలవరానికి గురిచేస్తోంది.

# 'మీ ఇంట్లో గొడవైతే.. నన్ను అనొద్దు'...

## మహిళలతో ప్రధాని సరదా సంభాషణ

వారణాసి: ఫిబ్రవరి 24 (తరణం బ్యూరో)ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం తన సొంత నియోజకవర్గం వారణాసి లో పర్యటించిన విషయం తెలిసిందే. నూతనంగా నిర్మించిన అమూల్ బనస్ డైరీ ప్లాంట్‌ను ప్రారంభించిన ఆయన..స్థానికంగా పాల వ్యాపారం సాగిస్తున్న కొంతమంది మహిళలతో ముచ్చటించారు. పశువుల పోషణ, దాని వల్ల ఆర్థికంగా వారికి చేకూరుతున్న ప్రయోజనాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో సరదాగా మాట్లాడారు.''గిర్ ఆవుల పెంపకంతో మా కుటుంబ ఆదాయం పెరిగింది. మేం స్వావలంబన సాధించాం. ఈ ఆవులు మా కుటుంబంలో భాగమయ్యాయి'' అని మహిళలు సంతోషంగా చెప్పారు. దీనికి ప్రధాని స్పందిస్తూ.. ''పాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని మహిళల ఖాతాలోనే జమ చేయాలనేది మా ఆలోచన. మీకు ఇప్పుడు ఆదాయం వస్తోంది కదా.. ఇంట్లో మీరు దాదాగిరి చేస్తున్నారా? అయితే, దీని వల్ల మీ ఇంట్లో ఏదైనా గొడవ జరిగితే మాత్రం.. మోదీ వల్లే అని అనకూడదు'' అంటూ సరదాగా అన్నారు. ఆవులతో సెల్ఫీ తీసుకున్నారా? అని మోదీ అడగ్గా.. ఆ పని ఎప్పుడో చేశామంటూ మహిళలు బదులిచ్చారు.ఆ దృశ్యాలను ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ''మహిళా సాధికారతకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది. గిర్ ఆవులు వచ్చిన తర్వాత వారణాసి తల్లులు, సోదరీమణుల జీవితాలు మారాయని తెలిసి ఎంతో సంతృప్తిగా ఉంది''



అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

గుజరాత్‌కు చెందిన మేలు జాతి రకమైన 'గిర్' ఆవులు భారత్‌తో పాటు అమెరికా, మెక్సికో వంటి దేశాల్లోనూ చాలా పాపులర్. 'రాష్ట్రీయ గోకుల్ మిషన్' కింద కేంద్ర ప్రభుత్వం వీటిని దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొంతమంది మహిళలకు అందిస్తోంది. తాజాగా ప్రధాని ముచ్చటించిన మహిళలు ఈ పథకం కింద గిర్ ఆవులను పోషిస్తున్న వారే.

# చైనా మైండ్ గేమ్స్ ఆడుతుంది:

## జైశంకర్

దిల్లీ: ఫిబ్రవరి 24 (తరణం బ్యూరో)భారత్-చైనా సంబంధాలను ద్వైపాక్షిక చట్రంలో ఇరికించడానికి బీజింగ్ మైండ్ గేమ్స్ ఆడుతుందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ శుక్రవారం హెచ్చరించారు.సంబంధాల్లో సమతౌల్యతకు సంబంధించి మెరుగైన విధానాల కోసం ప్రపంచంలోని ఇతర అంశాలను ఉపయోగించుకోవడానికి సంబంధించి భారత్ తన హక్కులను వదులుకోకూడదని స్పష్టంచేశారు. దిల్లీలో జరుగుతున్న రైసీనా డైలాగ్ చర్చల్లో శుక్రవారం ఆయన మాట్లాడారు. సంబంధాల్లో సమతౌల్యత సాధించడం, కొనసాగించడమనేది రెండు దేశాలకు అతిపెద్ద సవాళ్లలో ఒకటిగా మారబోతోందని చెప్పారు. తూర్పు లద్దాఖ్‌లో వివాదానికి కారణమైన చైనా ఒప్పందాల ఉల్లంఘనే ప్రస్తుతం రెండు దేశాల మధ్య సత్వరం పరిష్కరించాల్సిన అంశమన్నారు.అందుకే రష్యా ఆసియా వైపు చూస్తోంది..పాశ్చాత్య దేశాలు ఒకవైపు రష్యాను చైనా కౌగిలిలోకి నెడుతూనే, మరోవైపు వారిద్దరూ కలిసిపోతున్నారంటూ గగ్గోలు పెట్టడం వింతగా ఉందని జైశంకర్ పేర్కొన్నారు. పాశ్చాత్య దేశాలు తలుపులు మూసేయడం వల్లే రష్యా ఆసియా వైపు,



పాశ్చాత్యేతర దేశాలవైపు జరుగుతోందన్నారు. రష్యా మొదటి నుంచీ గొప్ప రాజనీతిజ్ఞత కలిగిన దేశమని, ఏ ఒక్క దేశం (చైనా)తో మాత్రమే సంబంధాలు కొనసాగించదని జైశంకర్ పేర్కొన్నారు.

# మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి..



నెల్లూరు ఫిబ్రవరి 24(తరణం బ్యూరో )బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బుజ్జమ్మ ఇంట్లో విగత జీవిగా పడి ఉంది. గత కొంతకాలంగా బుజ్జమ్మ ఒంటరిగా నివాసం ఉంటుంది.మూడు రోజులుగా ఆమె కనపడటం లేదని గ్రామస్తులు భావించారు. ఆమె ఇంటి పక్కన వ వారికి వాసన వస్తుండడంతో వారు అనుమానంతో బుజ్జమ్మ ఇంటికి వెళ్లి చూడగా ఆమె చనిపోయి పడి ఉంది. దీంతో ఆమె కొడుకులకు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు. ఇంట్లో బీరువా పగలగొట్టి ఉండడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎఎస్పి , డి.ఎస్.పి వీరాంజనేయరెడ్డి, బుచ్చి సీఐ హైమారావు, డాగ్ స్క్వాడ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది...

# వైభవంగా సీతారాముల కళ్యాణం



ఒంటిమిట్ట ఫిబ్రవరి 24 తరణం విలేఖరిఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో శనివారం పౌర్ణమి సందర్భంగా టిటిడి పరిరక్షణలో ఆలయ అర్చకులు వీణా రాఘవాచార్యులు, మనోజ్ కుమార్ లు సీతారామ కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పచ్చటి మామిడి తోరణాలతో, అరటి పీలకలతో, వివిధ రకాల పుష్పాలతో కళ్యాణ వేదికను టీటీడీ నిర్వహకులు అద్భుతంగా అలంకరించారు. అనంతరం అర్చకులు శ్రీ సీతారామ ఉత్సవ మూర్తులను నూతన వస్త్రాలతో ఆభరణాలతో అలంకరించి కళ్యాణ వేదికపై ఆసీనులను గావించారు. అనంతరం అర్చకులు పాంచ రాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో ఆలయ స్వస్తి పుణ్యా వచనము, విశ్వక్సేన ఆరాధన, కోదండ రామస్వామికి యజ్ఞోపవీత ధారణ, మధుపర్కము, స్వామి, అమ్మవార్ల వంశవృక్షాలు, కన్యాదానము, మహా సంకల్పము, చూర్ణిక ,ప్రవర, కంకణ పూజ, కళ్యాణంలోని లగ్నఘట్టం, మహా మాంగల్య పూజ తదితర పూజా కార్యక్రమాలు భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ ఘడియలు సమీపిస్తుండటంతో జగదభిరాముని పరమ పావనమైన కరముల మీద అర్చకులు అత్యంత భక్తి ప్రభక్తులతో కళ్యాణాన్ని వీక్షించుటకు వచ్చిన భక్తుల సాక్షిగా సీతమ్మ తల్లి మెడలో మాంగళ్యధారణ గావించారు. ఈ సన్నివేశాన్ని భక్తులందరూ నేత్రానంతపర్వంతో తిలకించి తన్మయత్వంలో మునిగిపోయారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారి కళ్యాణ ఘట్టంలో పాల్గొని వారి వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామనామ సంకీర్తనలతో మార్మోగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు కళ్యాణ అనంతరం టీటీడీ పర్యవేక్షకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు, ఆలయ సూపర్డెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, విజిలెన్స్ ఆఫీసర్ గంగులయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన అతికారి కృష్ణ



సిద్దవటం ఫిబ్రవరి 24(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్దవటం గ్రామం ఎగువపేట లో నివాసం ఉంటున్న సంగటి వెంకటసుబ్బయ్య కుమార్తె వివాహ కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ మొత్తాన్ని సిద్ధవటం కు జనసేన నాయకులు వెంకటసుబ్బయ్య కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ జనసేన నాయకులు మహబూబ్ బాషా(బాబి), మస్తాన్, ఆరిఫ్, రేవాన్ మరియు ప్రభు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో 22 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు.

## ప్రెసిడెంట్ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.

మదనపల్లె ఫిబ్రవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో లయన్స్ కంటి ఆసుపత్రి నందు 22 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందనిలయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ప్రెసిడెంట్ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి స్పష్టం చేశారు. శనివారం వారిని కంటి చూపు పురోగతి పరీక్షలు నిర్వహించి, వైద్యులు సలహాలు, సూచనలు మేరకు వారిని వారి ఇళ్లకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ ఉచిత కంటి పరీక్షలు శిబిరాల్లోకంటి లో శుక్లం వున్న వారిని గుర్తించి వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు విజయ వంతంగా పూర్తి చేసి మరియు వారికి అవసరమైన మందులు, కంటి అద్దాలు అందజేసి పంపడం జరిగిందన్నారు. లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యం పేద సామాన్య ప్రజల అందత్వ సమస్య ను రూపుమాపడమే నన్నారు. ఇందుకోసం లయన్స్ క్లబ్ సభ్యులు సహకారం, లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు సహకారం తో నిర్విఘ్నంగా ఈ యజ్ఞాన్ని పూర్తిచేయగలుగు



తున్నామన్నారు. రానున్న రోజుల్లో కూడ ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో యం జె ఎఫ్, పి ఆర్ ఓ లయన్ గౌతమ్ రెడ్డి, కంటి వైద్యులు లయన్ డాక్టర్ నివేదిత మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పబ్లిక్ పరీక్షలసి ఎస్, డి ఒ, అడిషనల్ సిఎస్ ల విధి విధానాల సమావేశం

## ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య




కడప ఫిబ్రవరి 24 (తరణం విలేకరి) వైఎస్ఆర్ జిల్లా. ఇంటర్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్, అడిషనల్ సూపర్డెంట్ల సమావేశం కడప నగరంలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజ్ సెమినార్ హాల్ నందు జరిగింది. 2024 సంవత్సర మార్చి 1వ తారీఖు నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు విధి విధానాలను, ఎగ్జామ్ సెంటర్ నందు కల్పించాల్సిన మౌలిక వసతులు, పర్యవేక్షణ, విద్యార్థులకు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి సియస్, డి.వోలు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా ప్రశాంతంగా జరపడానికి తీసుకున్న చర్యలను వివరించారు. సీసీ కెమెరా పరివేక్షణలో ఎలాంటి అవకాశాలకు తావులేకుండా పరీక్షలు నిర్వహించి, వైఎస్ఆర్ జిల్లాకు మంచి పేరు తేవాలనిబండి వెంకటసుబ్బయ్య సమావేశంలో తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డి. వి.ఇ ఓ. జి.శ్రీనివాసులు రెడ్డి, డి.ఇ.సి.నెంబర్లు,అర్.ఐ.ఓ. ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నెల్లూరు టీడీపీదే...

## నక్కలోళ్ల జీవన స్థితి మారుస్తాను..
## మాజీ మంత్రి, నగర నియోజకవర్గ టీడీపీ
## ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు ఫిబ్రవరి 24(తరణం బ్యూరో )అసలు రాష్ట్రంలో...వైసీపీ ప్రభుత్వం ఉందో లేదో...అన్న సందేహంలో ప్రజలు ఇప్పటికీ ఉన్నారని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ ఎద్దేవా చేశారు. బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ పర్యటనలో భాగంగా... నెల్లూరు నగరం 51వ డివిజన్‌లోని బోసు బొమ్మ.. నక్కలోళ్ళ సెంటర్ తదితర ప్రాంతాల్లో నారాయణ పర్యటించారు. ముందుగా డివిజన్ నాయకులు, స్థానికులు ఆయనకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి వారి కష్టాలు, బాధలు తెలుసుకున్నారు. అదే సమయంలో...ఓ వృద్ధురాలి జీవన స్థితిని చూసిన ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఆమెతో కొద్దిసేపు మాట్లాడారు. నాకు ఎవరూ లేరు నాయన...చెప్పింది...ఆ మాటతో నారాయణ మనస్సు బరువెక్కింది...అమ్మ...నీకు నేనున్నాను...నీ కష్టాలు...బాధల్ని నేను తీరుస్తానని ఆ వృద్ధురాలికి ఆయన కొండంత ధైర్యాన్ని ఇచ్చారు. స్థానికులు పలు సమస్యల్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన నారాయణ...2024లో మన ప్రభుత్వం వస్తుందని...రాగానే ఖచ్చితంగా మీ సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో వారందరూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ..ఈ డివిజన్ చాలా స్లమ్ ఏరియా అని.. గత 50 ఏళ్లుగా ఇక్కడే వీరు జీవనం సాగిస్తున్నారన్నారు. నేను పుట్టి పెరిగిందని నెల్లూరే అయినా... ఈ డివిజన్‌లో ఎప్పుడూ పర్యటించలేదన్నారు. ఎవరితో మాట్లాడినా...వారి బాధలు, కష్టాలు చెప్పుకుంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఖచ్చితంగా వీరి జీవన స్థితి మార్చాలని...అది ప్రభుత్వం బాధ్యత అని చెప్పారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అయినా...నిరుపేదలు నిరుపేదలుగా ఉంటున్నారంటే అది ప్రభుత్వం వైఫల్యమేనన్నారు. ప్రతీ ఒక్కరితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నానని...వీరి జీవనం విధానంపైన తనకు కొంత అవగాహన కూడా వచ్చిందన్నారు. నేను మరో 15 రోజుల్లో ఈ డివిజన్ కి వస్తానని...వారందరితో మళ్లీ ఒక సారి మాట్లాడి...అధికారంలోకి రాగానే...అందరికి ఖచ్చితంగా షాపులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో



ఉంటే...అధికారుల్నే ఇక్కడికే పిలిపించి...స్పాట్‌లోనే వాళ్లకి షాపులు మంజూరు చేసేవాడనన్నారు. మీ అందరి ఆశీస్సులు...దీవెనలతో మరో రెండు నెలల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని...వచ్చిన వెంటనే ఈ డివిజన్‌లోని నిరుపేదలకి ఇళ్లు, షాపులు కట్టిస్తానన్నారు. నిరుపేదలందరికి ఆర్థికంగా ఎదగాలన్నదే...టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో ఎవరికి తెలిదయని...అసలు ప్రభుత్వం ఉందో లేదో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో మనం ఉన్నామని...ప్రజలందరూ ఐదేళ్లకు ఒక సారి ఒక నాయకుడుని ఎన్నుకుంటారన్నారు. పంచాయతీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్‌లను ప్రజలు ఎన్నుకుంటారని... అదే విధంగా మున్సిపాలిటీ స్థాయిలో కార్పొరేటర్లను ఎన్నుకుంటారన్నారు. వీరందరూ కలిసి పరిపాలన చేయాలని...వీరిపైన ఎమ్మెల్యేలు, మంత్రులు ఉంటారని...వీరందరిపైన ముఖ్యమంత్రి ఉంటారన్నారు. ఇది ప్రజలు ఎన్నుకోబడిన వ్యవస్థ అని చెప్పారు. అయితే అసలు ఇక్కడ అధికారులు లేరని, లోకల్ బాడీ లేదని...ఎమ్మెల్యేలు లేరు...మినిస్టర్లు లేరు...మొత్తం వన్ మెన్...తాడేపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏది చెబితే అదేనని...తనదైన శైలిలో జగన్ సర్కార్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కంప్యూటర్లు మాయమైపోతాయని...అదే విధంగా బిల్డింగ్ లు కూడా మాయమైపోతాయని సెటైర్లు వేశారు. 2024లో ఖచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా... నెల్లూరు మాదేనని...10కి 10 స్థానాలు సాధిస్తామని తేల్చి చెప్పారు. అధికారంలోకి రాగానే ప్రజలందరికి సుపరిపాలన అందిస్తామని... నెల్లూరు సిటీలో పెండింగ్ లో ఉన్న వర్క్ లన్నింటిని పూర్తి చేసి...స్మార్ట్ సిటీగా మారుస్తానని ప్రజలందరికి నారాయణ హామీ ఇచ్చారు.

# వైభవంగా అశ్వర్థ నారాయణ స్వామి కళ్యాణం



సిద్దవటం ఫిబ్రవరి 24(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేటలో వెలసిన కాశిరెడ్డి నాయన స్వామి ఆరాధన

ఉత్సవంలో భాగంగా శనివారం పౌర్ణమి రోజున అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణము అంగరంగ వైభవంగా జరిగింది. గుడి ఆవరణంలో ఉన్న రావిచెట్టు, వేప చెట్లకు కళ్యాణం నిర్వహించారు. భక్తులు అధిక తరలి వచ్చి కళ్యాణాన్ని తిలకించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

రాజంపేట .ఫిబ్రవరి .24 (తరణం ప్రతినిధి)రాజంపేటలోని పాత బస్టాండ్ కూడలిలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సీనియర్ లయన్ నాశరుద్దీన్ తల్లి ఎస్ .మహబూబ్ జాన్ జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. రాజంపేట చుట్టుపక్కల ప్రజలకు ఏ ఆపద వచ్చిన లయన్స్ క్లబ్ సభ్యులు ఎప్పుడు సేవ చేయడానికి ముందు

ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనిగలుపాటి చంద్ర నాయుడు, క్లబ్ సభ్యులు ఎం రామకృష్ణ నాయుడు, షేక్ అబ్దుల్లా, ఏ. వెంకటసుబ్బయ్య నాయుడు, క్లబ్ కార్యదర్శి నరసింహరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



25.02_Thur-Tharanam 1-8.qxd 2/24/2024 7:25 PM Page 3



# ఏ.పీ.పీ.ఎస్సీ స్క్రీనింగ్ టెస్ట్ వ్రాత పరీక్ష కు పటిష్ట బందోబస్తు

## జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్




కడప, ఫిబ్రవరి 24 (తరణం క్రైమ్ రిపోర్టర్) జిల్లా లో ఫిబ్రవరి 25 న ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి ఒంటి గంట వరకు జరగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్ 2 స్క్రీనింగ్ టెస్ట్ వ్రాత పరీక్షకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. గ్రూప్ 2 పరీక్ష నేపథ్యంలో 400 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్.పి తెలిపారు. 5 మంది డి.ఎస్.పి లు, 14 మంది సి.ఐ లు, 25 మంది ఎస్.ఐ లు, 100 మంది ఏ.ఎస్.ఐ/హెచ్.సి లు, 160 మంది కానిస్టేబుళ్లు, 80 మంది మహిళా పోలీసు కానిస్టేబుళ్లు బందోబస్తు విధుల్లో ఉంటారని ఎస్.పి తెలిపారు. కడప. ప్రొద్దుటూరు, పులివెందుల, మైదుకూరు లోని పరీక్ష కేంద్రాల పర్యవేక్షణకు 17 రూట్ మొబైళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ వివరించారు.జిల్లాలో మొత్తం 67 సెంటర్ లలో 23,806 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలి. పరీక్ష పూర్తయ్యేంతవరకు పరీక్షా కేంద్రం నుండి అభ్యర్థులు బయటకు వెళ్ళుటకు అనుమతించరు. ఇది గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగా రావాలన్నారు. అభ్యర్థులు వెంట తెచ్చుకునే విలువైన సామాన్లు వారే సొంతంగా భద్రపరచుకోవాలి.వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించే నియమ నిబంధనలు పాటించాలి.సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు మొదలైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవు.పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వేయవలెను.144 సెక్షన్ అమల్లో ఉన్నందున, పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడడం నిషేధం.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఉన్నా కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08562-246344 కు కాల్ చేయాలని సూచించారు.అభ్యర్థులకు ముఖ్య గమనికపరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, ఒరిజినల్ గవర్నమెంట్ అప్రూవ్డ్ ఐడి కార్డ్ తో మాత్రమే అనుమతించబడును.మంచినీటి సదుపాయం ఆయా పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాగులు కానీ, మొబైల్ ఫోన్స్, ఇతర ఏ ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్లు కానీ పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించబడవు. వాటికి పూర్తి బాధ్యత అభ్యర్థులదని తెలియజేయుచున్నాము.అభ్యర్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్ కి మరియు చెడు ప్రవర్తనకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్ ఫెయిర్ మీన్స్) యాక్ట్, 1997 చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ తెలిపారు.

# వైసిపి, టిడిపి, జనసేన, అనుసరిస్తున్న బిజెపి అనుకూలవైఖరి రాష్ట్రానికి ప్రమాదకరం.

-బిజెపి సర్కార్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోంది.
-వైసిపి, టిడిపి, జనసేనకు ఓట్లువేస్తే బిజెపికి వేసినట్లే .
-బిజెపి, వైసిపి, టిడిపి, జనసేనలను నమ్మొద్దు.
-వైసీపీ, టీడీపీ లతో బీజేపీ మైత్రి బహిరంగమే.
-టిడిపి, జనసేన మిత్ర జోడి బిజెపిని ప్రశ్నించకుండా వైసిపిని ఓడించలేరు.
-కడప ముస్లిం మైనార్టీసభలో సిపిఎం జిల్లాకార్యదర్శి జి.చంద్రశేఖర్.



కడప చిన్నచౌకు ఫిబ్రవరి- 24-( తరణం విలేఖరి)- ఫిబ్రవరి 23వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు కడప స్థానిక రవీంద్ర నగర్ లోని యు.ఎస్. మహల్ కళ్యాణ మండపంలో ఐక్య ముస్లిం మైనార్టీ సంఘాలు దర్గాల పరిరక్షణకమిటీ పీఠాధిపతి, గురువులు ఖందీర్ అధ్యక్షతన “ఈవీఎంలు వద్దు - బ్యాలెటే ముద్దు” అనేఅంశంపై నిర్వహించిన సభలో నిర్వాహకుల ఆహ్వానంమేరకు హాజరైన భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్ట్) జిల్లాకార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... వైసిపి, టిడిపి, జనసేన అనుసరిస్తున్న బిజెపి అనుకూలవైఖరి రాష్ట్రఅభివృద్ధికి ప్రమాదకరమన్నారు. 2014 రాష్ట్ర విభజనచట్టంలోని ప్రధానమైన అంశాలైన రాష్ట్రానికి ప్రత్యేకహోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టుగా నిర్మాణం, రైల్వే జోన్లు, 42 కేంద్ర ప్రభుత్వసంస్థల నిర్మాణం, రాష్ట్ర లోటుబడ్జెట్ భర్తీ, వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ఉత్తరాంధ్రల అభివృద్ధికి ప్రత్యేక, ఆర్థిక ప్యాకేజీలు, కడప ఉక్కుపరిశ్రమ నిర్మాణం లాంటి పార్లమెంట్ చే ఆమోదించబడి, రాష్ట్రపతి ఆమోదంపొందిన ఏఒక్కటికూడా అమలుచేయని బిజెపి సర్కార్ తో జనసేన, టిడిపి, వైసిపిల మైత్రి రాష్ట్రప్రజలకు తీవ్రమైన నష్టదాయకమన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోందని ఎన్.ఆర్.సి., సి.ఎ.ఎ. తెచ్చి దేశంలోని మైనార్టీలకు ఓటుహక్కు లేకుండా చేయటానికి ప్రయత్నించారని, దేశంలోని రాజ్యాంగ పరిరక్షణ శక్తులు, మైనార్టీలు, వామపక్షాలు, ప్రతిపక్షాలు ఐక్యంగా తిప్పి కొట్టగలిగారన్నారు. ఇప్పుడు కొత్తగా బిజెపి ఎన్నికల కుయుక్తులు చేస్తోందని అందులో భాగమే ఈవిఎంల ట్యాంపరింగ్ చిప్స్ ఏర్పాటు చేయటం అన్నారు. ఈవీఎంల పారదర్శకతపై దేశవ్యాప్తంగా ప్రజా అనుకూల మేధావుల్లో అనేక అనుమానాలు ఉన్నాయని 270 పార్లమెంటు నియోజకవర్గాల ఈవీఎంలు అదృశ్యమయ్యాయని అవి ఎక్కడ ఉన్నాయి, ఎప్పుడు ఏ నియోజకవర్గాలకు పంపించబడతాయి వాటి వినియోగం బిజెపికి లాభదాయకమను విమర్శలకు బిజెపి ఇప్పటివరకు సమాధానం చెప్పలేదని, దేశప్రజలలో అనుమానాలు నిజాలనిపిస్తున్నాయని వారు తెలిపారు. వైసిపి, టిడిపి, జనసేన లకు ఓట్లువేస్తే బిజెపికి వేసినట్లేనని ఆయన గుర్తుచేశారు. బిజెపి, వైసిపి, టిడిపి, జనసేన లను రాష్ట్రప్రజలు నమ్మవద్దని హితవు పలికారు. వైసీపీ, టీడీపీ లతో బిజెపి మైత్రి బహిరంగమేనని విమర్శించారు. టిడిపి, జనసేన మిత్రజోడి బిజెపిని ప్రశ్నించకుండా వైసీపీని ఓడించలేరని ఆయన జోష్యం చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్, వామపక్షాల కూటమి రాష్ట్రప్రజల ముందుకు “ప్రజా రాజకీయాలతో లౌకిక ప్రజాస్వామ్య భావాల”తో రాబోతున్నాయని, ప్రజలు ఆదరించాలని, మైనార్టీల రక్షణ “లౌకిక కూటమి” తోనే సాధ్యమని ఆయన తెలిపారు.

# బాబు సూపర్ సిక్స్ కి అన్ని నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం

## - బుద్ద నాగ జగదీష్



(అనకాపల్లి.ఫిబ్రవరి24, తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విస్తృత ప్రచారం చేయడానికి అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుండి ప్రతినిధులను ఎంపిక చేసి వారి ద్వారా ప్రతి నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించటానికి పార్లమెంట్ కార్యాలయంలో శనివారం వారికి శిక్షణను ఇచ్చామని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండల సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు తెలియజేశారు.బాబు రండి బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా పేద ప్రజలను ఆదుకోవడానికి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో యువతకు ఉద్యోగాలు లేక వైసిపి హామీలతో దగాపడ్డ నిరుద్యోగులకు అది అవకాశాలు కల్పించడానికి 20 లక్షల ఉద్యోగాలు కల్పనకు ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ప్రతి నెల చెల్లిస్తామని,స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 రూపాయలు ఇస్తామని, కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకున్న వారందరికీ ఈ పథకం ద్వారా అమలు చేస్తామని, అనకాపల్లి జిల్లాలో రైతాంగాన్ని దగా చేసిన జగన్ రెడ్డి జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరణ చేస్తామని, ప్రతి సంవత్సరంకేంద్రం ఇచ్చిన 6000 కాకుండా 12,500 చెల్లిస్తామని చెప్పి రైతులను మోసం చేసిన విషయాన్ని గ్రహించి భూమి కలిగిన ప్రతి రైతుకు సంవత్సరానికి 20,000 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని,మహిళలు గ్యాస్ ధరలతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు గమనించి ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తామని, 18 సంవత్సరాల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 వందలు ఇస్తామని,అలాగే జిల్లాలో పార్టీ ఆర్టీసీ బస్సుల్లో ఎక్కడికి వెళ్ళినా ఉచితంగా ప్రయాణం చేసే విధంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ఈ ఆరు పథకాలను పూజా తప్పకుండా అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ తరఫున హామీ ఇస్తూ ప్రతి ఇంటికి పార్టీ సభ్యులు వెళ్లి ఈ పథకాలకు అర్హులను గుర్తించి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ప్రతి కుటుంబానికి చంద్రబాబు నాయుడు తరఫున ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించి హామీ పత్రాన్ని ఇవ్వడం నాగ జగదీష్ తెలిపారు.ప్రతి నియోజకవర్గంలో పార్టీ నియమించిన ప్రతినిధులకు ఆయా ప్రాంతాల్లో తిరిగినప్పుడు సహకరించవలసిందిగా పార్టీ శ్రేణులకు నాగ జగదీష్ పిలుపునిచ్చారు.

# అడవికి నిప్పు సమాజానికి ముప్పు.

**పర్యావరణహితం కోసం సామాజిక బాధ్యతగా ఎక్కడైనా నిప్పు పెడితే అడ్డుకోవాలి.**
**ఉద్దేశపూర్వకంగా అడివికి నిప్పు పెడితే కఠినమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడబోము.**
**మదనపల్లె సబ్ డిఎఫ్ఓ ఎస్. శ్రీనివాసులు.**



మదనపల్లె ఫిబ్రవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అడవికి నిప్పు సమాజానికి ముప్పు తెస్తుందని ఉద్దేశ పూర్వకంగా అడివికి ఎవరైనా నిప్పు పెట్టిన కఠినమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని మదనపల్లె సబ్ డిఎఫ్ఓఎస్. శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం స్థానిక అటవీ శాఖ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణహితం కోసం సామాజిక బాధ్యతగా అడవికి నిప్పు పెట్టడ్డాన్ని అడ్డుకోవడం తో పాటు ప్రజలకు అవగహన కల్పించాలని కోరారు. ఇటీవల కాలంలో మదనపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అడుగు నిప్పు పెట్టడం తరచూ జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి హాని కలగడంతో పాటు వర్షాభావ పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని, పచ్చదనం హరించుకు పోతుందని, వన్యప్రాణుల కు ప్రాణహాని కలుగుతుందని అంతేకాకుండా వర్షా కాలంలో విత్తనాలు మొలక శాతం తగ్గిపోయి, కొత్త మొక్కలు పెరుగుదల కు అవరోదం కలిగి అడువులకు తీవ్ర నష్టం కలుగు తుందన్నారు. పశువులు, గొర్రెల కాపరులు అవగాహన రాహిత్యంతో కొత్త గా మేత వస్తుందని తరచుగా అడుగులకు నిప్పు పెట్టడం జరుగుతుందని ఇలాంటి పనులకు స్వస్తి పలకాలని సూచించారు. భారతదేశంలో 33 శాతం ఉండాల్సిన అడువులు క్రమేనా తగ్గి 23 శాతానికి పరిమిత మయ్యాయని గుర్తు చేశారు. ఎక్కడైనా అడవికి నిప్పు పెట్టిన సంఘటనలు ఉంటే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల అనేక అటవీ జంతువులు మృత్యువు పాలవుతాయని కావున ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను గుర్తించి ఇలాంటి పనులకు స్వస్తి పలకాలు అన్నారు. అంతేకాకుండా అడవికి నిప్పు అడవి విస్తరణకు ముప్పు తెస్తుందని దీనివల్ల పర్యావరణం దెబ్బతిని, కరువు కాటకాలతో పాటు వర్షాభావ పరిస్థితులు తాగు, సాగునీటి ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ విషయాన్ని రైతులు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఎవరైనా ఆకతాయిలు అడవి నిప్పు పెట్టిన చట్టం తన పని తాను చేసుకు పోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ మదన్ మోహన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం లు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన “డా.హిమశేఖర్ స్కూల్” వార్షికోత్సవ సంబరాలు





(అనకాపల్లి.ఫిబ్రవరి 24,తరణం (ప్రతినిధి)స్థానిక దాసరిగెడ్డ రోడ్ శంకర్ కొలనిలో గల డాక్టర్ హిమశేఖర్ స్కూల్ వార్షికోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి,కార్యక్రమం అంతా విద్యార్థులు,తల్లితండ్రులు తో ఉత్సాహం,కేరింతలతో సాగింది.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ నృత్యాలతో అలరించారు, ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆర్ ఎస్ ఎస్ అనకాపల్లి జిల్లా ప్రచారక్ హరి బాబు మాట్లాడుతూ చదువులతో పాటు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమమాలలో పాల్గొనడం ద్వారా పిల్లలలో పోటీతత్వం తో పాటు వారిలో ఆసక్తి తెలుసుకోవచ్చు అని తెలియజేసారు.కరస్పాండెంట్ కె.జనార్ధన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంనకు విచ్చేసిన తల్లితండ్రులకు పేరు పేరున ఈ కార్యక్రమం స్వాగతం పలుకుతుంది అని,పిల్లలకు చదువు తో పాటు క్రమశిక్షణ కూడా చాలా అవసరం అని, తల్లిదండ్రులు ప్రతి రోజు కొంత సమయం పిల్లలతో గడపాలని తెలియజేసారు,ఈ కార్యక్రమంలో తల్లితండ్రులు, విద్యార్థులతో పాటు చైర్మన్ ఉషా నందిని,సౌరబ్,సౌజన్య, ప్రిన్సిపాల్ పి.సురేష్, ఉపాధ్యాయులు గోపి కృష్ణ, జగన్,నాగశివ,పూర్ణ,ఇందిర,శేషు,శ్రీదేవి,శిరీష,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ కుమార్ పై హత్య ప్రయత్నం..



నెల్లూరు ఫిబ్రవరి 24(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని మొలకల పూండ్ల గ్రామానికి చెందిన నవీన్ కుమార్ యాదవ్ అనే వ్యక్తిని సైదాపురం అరుంధతీయ వాడకు చెందిన కొందరు కిడ్నాప్ చేసి దాడి చేశారు. దీంతో గాయాలైన బాధితుడు నెల్లూరులోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.సైదాపురం మండలంలోని మొలకల పూండ్ల గ్రామానికి చెందిన నవీన్ కుమార్ యాదవ్ అనే వ్యక్తి రాయి వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా సైదాపురంలోని అరుంధతీయ వాడ ప్రాంతానికి చెందిన కుంచం వేమయ్య, మస్తాన్, కళ, బుజ్జయ్య, మహేంద్ర,రత్నయ్య మరికొందరు కలిసి..కరెంట్ ఆఫీసు వద్ద ఉన్న నవీన్ కుమార్ ను శుక్రవారం రాత్రి కిడ్నాప్ చేశారని బాధితులు ఆరోపించారు. పాత కక్షల నేపద్యంలో నవీన్ కుమార్ ను అరుందతీయ వాడ ప్రాంతంలో ఉన్న మాతమ్మ దేవాలయం వద్ద బందించి దాడి చేసి గాయపరిచారు. తీవ్ర గాయాలతో ఉన్న నవీన్ కుమార్ ను చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ మేరకు బాధితులు పోలీసులకు పిర్యాదు చేశారు. విచారించి న్యాయం చేయాలని వారు కోరారు.

25.02_Thur-Tharanam 1-8.qxd 2/24/2024 7:25 PM Page 4



# ఉత్తమ సేవలందించిన వార్డు వాలంటీర్లకు సన్మానం.

## 25 వ వార్డు కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్.



మదనపల్లె ఫిబ్రవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె మునిసిపాలిటీ 25 వ వార్డు పరిధిలో ఉత్తమ సేవలు అందించిన వార్డు వాలంటీర్లు ను 25 వ వార్డు కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ ఘనంగా సన్మానిస్తూ అభినందనలు తెలిపారు. శనివారం స్థానిక నక్కల దిన్నె తాండ సచివాలయం లో 13 మంది వాలంటిర్లు ను దుశ్యాలువ, ప్రశంస పత్రాలతో సన్మానించారు. అలాగే ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్న వాలంటీర్ల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలందిస్తున్న వాలంటీర్లకు ప్రతి ఏటా నగదు బహుమతులతో పాటు వారి సేవలను గుర్తించి గౌరవించడం జరుగుతుందని చెప్పారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు ప్రతి ఒక్కరి అవసరాలను గుర్తించి వాటిని ప్రభుత్వం నుండి వారికి అందించడం లో ప్రధాన భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సచివాలయం అడ్మిన్ లోకేష్, వాలంటీర్లు లలిత, దీప, సునీరా, రెడ్డమ్మ, శైలు, సాలమ్మ, శివ లు పాల్గొన్నారు.

# అనాధలకు ఆదరణ చూపించిన, ఎస్ఐ హృషికేశవరెడ్డి..



కమలాపురం, ఫిబ్రవరి 24(తరణం విలేఖరి)కమలాపురం పట్టణములోని అభాగ్యులకు ఆదరణ చూపించిన కమలాపురం ఎస్ఐ హృషికేశవరెడ్డి, శనివారం రోడ్డుపైఏటు వెళ్లాలో తెలియక రోడ్ల పైన ఉంటూ నడవలేని పరిస్థితిలో ఉన్న ఒక అభాగ్యుడిని, అలాగే కమలాపురం పట్టణంలో ఒంటరిగా జీవిస్తు అనారోగ్యంతో బాధపడుతున్న మరో వ్యక్తితో ఇద్దరినీ కమలాపురం పట్టణంలోని అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబు సహకారంతో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో చేర్పించిన ఎస్సై, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అభాగ్యులకు యాచకులకు ఎంతోమందికి సహాయపడుతున్న వృద్ధాశ్రమం యాజమాన్యం ను అలాగే అన్ని విధాల సహకరిస్తున్న అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ను అభినందించారు, ఇలాంటి వారికి సేవ చేయడం అభినందనీయమన్నారు,ఈ కార్యక్రమంలో వాలంటరీ శ్యామ్,తదితరులు పాల్గొన్నారు..

# నిజం గెలవాలి తో భరోసా నిచ్చిన నారా భువనేశ్వరి.

## టిడిపి తోనే బిసి లకు భవిష్యత్తు.
## టిడిపి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య.



మదనపల్లె ఫిబ్రవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అధికార వైకాపా ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడంతో ఆవేదనతో రాష్ట్రవ్యాప్తంగా పలువురు కార్యకర్తలు మృతి చెందారు. దీంతో ఆయన సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పేరిట మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించడానికి శ్రీకారం చుట్టిందని, ఇది టిడిపి శ్రేణులకు ఎంతో భరోసానిచ్చిందని టిడిపి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలకుంట నాగయ్య పేర్కొన్నారు. ఇటీవల మదనపల్లి పర్యటనకు విచ్చేసిన నారా భువనేశ్వరిని బీసీ జిల్లా మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దుబ్బిగాళ్ల భాస్కర్, రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చెంద్రాయుడులతో కలసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ చంద్రబాబును రాజకీయంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశారని, దీనిని జీర్ణించుకోలేని పార్టీ కార్యకర్తలు, సీబీఎన్ అభిమానులు అశువులు బాశారని దీంతో వారి కుటుంబాలకు అండగా ఉంటానని నిజం గెలవాలి పేరిట నారా భువనేశ్వరి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేయడం తెలుగుదేశం పార్టీ గొప్పతనమన్నారు. నిజం గెలవాలి కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, నారా భువనేశ్వరికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. యువగళం పాదయాత్ర, నిజం గెలవాలి కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సవాన్ని నింపిందని, త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో టిడిపి - జనసేన కూటమి ప్రభంజనం సృష్టించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.

# రాబోయే ఎన్నికల్లో వై కాపాను గద్దే దింపడానికి ప్రజల సంసిద్ధం..

## మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్



నెల్లూరు ఫిబ్రవరి 24(తరణం బ్యూరో )రాష్ట్ర ప్రభుత్వ పాలనలో జరుగుతున్న ఇసుక అక్రమ దోపిడీపై నిరసనగా చిట్టమూరు మండలం లో మెట్టు గ్రామం లోని ఇసుక రిచ్ నందు పార్టీ నాయకులు, జనసేన నాయకులు మరియు ప్రజలతో కలసి నిరసనలో పాల్గొన్న...మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అనంతరం మీడియాతో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రభుత్వం మోసపు మాటలతో అధికారంలోకి వచ్చి అందరిని మోసం చేసింది.అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అక్రమంగా ఇసుక దోపిడీ చేసి వేల కోట్లు దోచుకుది.రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా నేతల కనుసన్నల్లో 500కి పైగా రీచ్‌ల్లో అక్రమంగా,ఈసీలు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు.వైకాపా అధికారంలోకి రాగానే తెదేపా ఇచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసింది.నియోజకవర్గంలో అక్రమంగా ఇసుక తరలించి కోట్లు సంపాదించారు.ఇక్కడ ఇసుక తరలించడం వలన చుట్టూ పక్కల

ఉన్న గ్రామాలకు త్రాగు నీరు అందకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని తెలుస్తూ వాటికి సంబంధించిన ఫొటోలు, నకిలీ బిల్లుల పుస్తకాలు, తదితర ఆధారాలతో కమిటీ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి వెళ్లింది.అయినప్పటికీ ప్రభుత్వం ఇసుక దోపిడి మాత్రం ఆపటం లేదు.రాబోయే రోజులలో ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు , మద్దాలి సర్వోత్తమ రెడ్డి,నాయకులు జనార్ధన్ రెడ్డి,రాజేష్ రెడ్డి,కోకొల్లు మధు యాదవ్,తీగల సురేష్ ,జలీల్ అహ్మద్,మోహన్ రెడ్డి,చిన్నారావు,కాపులూరు చెంచురామయ్య, మురళి,వేముల సునీల్,సందీప్,సాయి,జనసేన నాయకులు ఇంద్రవర్ధన్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# నల్లబాలెం గ్రామంలో 23.94 లక్షల అభివృద్ధి పనులు..

## నూతన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన.. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి





నెల్లూరు ఫిబ్రవరి 24(తరణం బ్యూరో )రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి వివిధ పథకాలను రూపొందించి, సమర్ధవంతంగా అమలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు.పొదలకూరు మండలంలో తాటిపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని నల్లబాళెం గ్రామంలో 23.94 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. తాటిపర్తి గ్రామ పంచాయతీ పరిధిలో 2019-24 మధ్య కాలంలో వివిధ అభివృద్ధి పనుల క్రింద సుమారు 24.96 కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేశామన్నారు. నల్లబాలెం గ్రామంలో 112 మందికి 178 ఎకరాల అసైన్మెంట్ భూములను పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ భూములను చిరకాలంగా సాగు చేసుకుంటున్న 52 మందికి 148 ఎకరాల భూమిని పూర్తి యాజమాన్య హక్కులు కల్పించి వారికి స్వాధీన పర్చామన్నారు. గత ప్రభుత్వంలో ఆగిపోయిన సిమెంట్ రోడ్లు 2 కోట్ల 94 లక్షల వ్యయంతో నిర్మించి పూర్తి చేసామన్నారు.ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి చెప్పిన మాటప్రకారం సంఘ బంధాలు మహిళలకు సంబంధించిన బకాయిలు 4 విడతలలో మహిళల ఖాతాల్లో జమ చేసారని, అదేవిధంగా వై. యస్.ఆర్. చేయూత క్రింద 45 నుంచి 60 సంవత్సరములు లోపు వయసున్న వారికి మూడు విడతల్లో వారి ఖాతాల్లో రు.18,750 లు జమ చేయడం జరిగిందని, నాలుగో విడత ఈ నెలలోనే జమ చేయడం జరుగుతుందన్నారు. వృద్ధుల పింఛను 3 వేల రూపాయలకు పెంచి ఠంచనుగా ప్రతి నెల 1వ తారీఖున గ్రామ సచివాలయ వాలంటీర్ ద్వారా మీ ముంగిటికే అందిస్తున్నదన్నారు.సాగునీటికి రైతులు ఇబ్బంది పడకుండా సకాలంలో వర్షాలు కురిశాయి అని,రైతులకు సచివాలయం ముంగిట వున్న అర్.బి.కే. ల ద్వారా ఎరువులు , విత్తనాలు సమృద్ధిగా సరఫరాచేయగలుగుతున్నామన్నారు. రైతులు నిర్ణయించిన మద్దతు ధర కన్నా 20 శాతం అధికంగా వ్యాపారస్థులు కొనుగోలు చేస్తున్నారన్నారు.రైతులకు విక్రయాల్లో ఇబ్బంది లేకుండా , చూస్తామని మంత్రి తెల్పారు. సర్వేపల్లి నియోజక వర్గంలో గడప గడపకు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామన్నారు. మట్టి రోడ్డు లేకుండా పూర్తి స్థాయిలో సిమెంట్ రోడ్లు వేశా మన్నారు.మీ ఇంటి బిడ్డగా, నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూనే ఉంటానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జె.డి. సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏ.డి. శివ నాయక్, ఏ.ఓ గీత, పొదలకూరు తహసిల్దార్ వీర వసంతరావు, యం.పి. డి. ఓ. మహమ్మద్ రఫీ, జడ్పిటిసి నిర్మలమ్మ, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.నల్లబాలెం గ్రామంలో 112 మందికి 178 ఎకరాల అసైన్మెంట్ పట్టాలు పంపిణీ కాకాణి.

# పొదుపు సంఘాలను ప్రోత్సహించడానికి వైయస్సార్ ఆసరా.

## పారదర్శక వాలంటీర్లు సేవల కు వందనం.
## వైకాపా నేతలు.



మదనపల్లె ఫిబ్రవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లి మండలంలో 4వ విడత వైయస్సార్ ఆసరా మరియు వాలంటీర్లకు వందనం కార్యక్రమాలు నిమ్మనపల్లి జడ్పీ హైస్కూల్ గ్రౌండ్ లో జరిగాయి. శనివారం జరిగిన ఈ కార్యక్రమాల కి మదనపల్లి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, నిమ్మనపల్లి మండలం వైస్సార్సీపీ ఇంచార్జ్ సదాశివరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ మండల ఇంచార్జ్ రమణా రెడ్డి, ఎంపీపీ నరసింహులు, మండల వైస్సార్సీపీ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు లు హాజరయ్యారు. ఈ సందర్బంగా నిస్సార్ అహమ్మద్ మరియు నరేష్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని అక్క చెల్లెమ్మలకు ఆసరా కార్యక్రమం ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతొందని పేర్కొన్నారు. పొదుపు సంఘాల రుణాల కి సంబంధించి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చుతూ నాలుగవ విడత నగదు ను చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సేవలందిస్తున్న వాలంటీర్లను గుర్తించి ప్రతి సంవత్సరం వారిని మరింతగా ప్రోత్సహించడానికి సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాలను అందించి వారి సేవలను గౌరవించడం జరుగుతొందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చడంలో వాలంటీర్లు సేవలు అభినందనీయమని కొనియాడారు. కావున రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఎంపీ మరియు ఎమ్మెల్యే అభ్యర్థులకు అండగా నిలిచి ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు, సచివాలయం , పంచాయతీ , రెవిన్యూ సిబ్బంది, వైయస్సార్ ఆసరా లబ్ధిదారులు, మహిళలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# టిడిపి అధినేత నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను

## రాయచోటి ఎమ్మెల్యేగా గెలిచి నారా చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇస్తా
## తన గెలుపుకు ప్రతి టిడిపి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలి
## రాయచోటి టిడి పి ఎమ్మెల్యే అభ్యర్థి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి



అన్నమయ్యఫిబ్రవరి 24 ( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రంలో రాయచోటి ఎమ్మెల్యే టి డి పి అభ్యర్థి గా తన ను ప్రకటించి టిడిపి అదినేత నారా చంద్ర బాబు నాయుడు నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.టిడిపి అధినేత పలు మార్లు సర్వే లు నిర్వహించి తన కు ఎమ్మెల్యే అభ్యర్థి గా టికెట్ కేటాయించడం సంతోషం గా ఉందన్నారు .సందర్బంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికలలో రాయచోటి టిడిపి ఎమ్మెల్యేగా గెలిచి నారా చంద్రబాబునాయుడుకు బహుమతిగా ఇస్తానన్నారు.గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.వైసిపి కార్యకర్తలు నాయకులు దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో హడావిడిగా అక్కడక్కడ సిమెంట్ రోడ్లు వేయడం పొరపాటిగా మారిందన్నారు.అంత తప్ప ప్రజలకు అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు.గత ఐదు సంవత్సరాలు గా ప్రజా సమస్యల ను గాలికి వదిలేసిన వై సిపి నాయకుల కు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.స్థానిక మండిపల్లి భవన్ లో టిడి పి కార్యకర్త లు నాయకుల కు స్వీట్ లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో టిడి పి కార్యకర్త లు నాయకులు,ప్రజలు తదితరలు పాల్గొన్నారు.

# మహిళా గొంతుకనవుతా, పార్లమెంట్ కి వెళ్లే అవకాశం ఇవ్వండి.

## .సునీత మహేందర్ రెడ్డి
## కాంగ్రెస్ లో చేరిన ఐదు వందల మంది వివిధ పార్టీ నేతలు
## సునిత మహేందర్ రెడ్డి కోసం ఐటీ జాబ్ కు రాజీనామా..కోట్ల దీప్తిరెడ్డి





శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నలగండ్ల లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తలు సమావేశంలో మాట్లాడుతూ..”మీరు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో మహిళా గొంతుక నవుతా” అని వికారాబాద్ జడ్పి చైర్ పర్సన్, చేవెళ్ల పార్లమెంటరీ కాంగ్రెస్ నేత పట్నం సునీతా మహేందర్ రెడ్డి అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ, కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సునీతారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నల్లగండ్ల, హైదర్ నగర్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్, బిజెపి పార్టీ నుంచి సుమారు ఐదు వందల మందికి పైగా కార్యకర్తలు, నాయకులు సునీతారెడ్డి సమక్షంలో కాంగ్రెసులో చేరారు. ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకొని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధి కి నోచుకోలేదని విమర్శించారు. తాము సెట్లర్లకు, పేదలకు, మైనార్టీలకు, బడుగు బలహీన వర్గాలకు, ఐటీ ఉద్యోగులకు అండగా ఉంటామని అన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన శేరిలింగంపల్లి లో మెజార్టీ సాధించి ఎంపీని కానుకగా ఇస్తామని అన్నారు. ఇక్కడ బీఆర్ఎస్, బీజేపీలు పోటీకి ముందే చతికిల పడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు. మొదటిసారి శేరిలింగంపల్లి కి వచ్చిన సునీతారెడ్డి కి జగదీశ్వర్ గౌడ్ దంపతులు, కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. చందానగర్ లోని సతీష్ నగర్ లో నివాస ముంటున్న ఐటీ ఉద్యోగిని కోట్ల దీప్తి రెడ్డి తన ఉద్యోగానికి రాజీనామా చేసి సునితమ్మ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆమె భర్త కోట్ల రజీత్ భార్గావ్ రెడ్డి సైతం కాంగ్రెసులో చేరారు. సునితమ్మ మీద ఉన్న అభిమానం మేరకు, ఆమెకు తనవంతు మద్దతు తెలపడానికి సుమారు 50 అంది మహిళలతో కలిసి కాంగ్రెసులో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, రఘునందన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సంజీవ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డి, నర్సింహ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సులోచన రెడ్డి, లలిత రాణి రాజపుత్, కుమార్, హరికిషన్, డివిజన్ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, మైనారాటి నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సహకారంతో 10 మంది విద్యార్థులకు అల్పాహారం




ఖానాపూర్ ఫిబ్రవరి 24(తరణం బ్యూరో) ఖానాపూర్ మండలంలోనిమస్కాపూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 126 మంది విద్యార్థుల కు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల ఆర్థిక సహకారం తో శనివారం నుండి అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఉదయం 8 గంటలనుండి రాత్రి 8 గంటల వరకు పాఠశాలలోనే ఉండి శ్రద్ధతో చదువుకుంటున్నారు. అంత ఉదయము ఇంటి లో విద్యార్థులు ఏమి తినకుండా రావడము గమనించిన పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు వాళ్ల ఆకలి తీర్చాలని భావించి 10వ తరగతి పరీక్షలు పూర్తి అయ్యేవరకు ఉదయం, సాయంత్రం 126 మంది విద్యార్థులకు పాఠశాలలోనే తయారుచేసే అల్పాహారం అందించాలని నిర్ణయించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు ఇర్రి నరేందర్ రెడ్డి, విషయ నిపుణులు బోనగిరి నరేందర్ రావు, తొంటి శంకర్, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, కందూరి శ్రీనివాస్, పుప్పాల స్వప్న, మారుతి, గంగాధర్, రమేష్ లు దీనికి కావాల్సిన నిధులను తామే భరించుకోవాలని నిర్ణయించుకొని శనివారం నుండి పాఠశాల లో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో

ఉపాధ్యాయుల ప్రయత్నాన్ని పలువురు మస్కాపూర్ వాసులే కాకుండా ఖానాపూర్ మండలం లోని పలువురు అభినందించారు ఈ పాఠశాలను ఆదర్శంగా తీసుకొని ఇతర పాఠశాలల్లో కూడా ఈ విధానాన్ని కొనసాగించాలని కోరుతున్నారు

# ఖానాపూర్ మున్సిపల్వైస్ చైర్మన్ కేటాయించాలి

## ముస్లిం సంఘాలు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కు వినతి



ఖానాపూర్ ఫిబ్రవరి 24(తరణం బ్యూరో) ఇటీవల అవిశ్వాసం నెగ్గి చైర్మన్ వైస్ చైర్మన్లు బి అర్ ఎస్ పార్టీకి చెందిన వాళ్లు పదవి చితులయ్యారు తిరిగి కొత్త చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఈనెల 28న జరుపాలని నోటీస్ ఇచ్చారుఈ దృశ్య వైస్ చైర్మన్ పదవి మైనార్టీలకు కేటాయించాలని ముస్లిం మత పెద్దలు కోరుతున్నారుఖానాపూర్ లోశనివారం విశ్రాంతి భవనంలో పట్టణం లోని అన్ని మస్జీద్ కమిటీలు ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని ముస్లిం మైనారిటీకి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు వినతి పత్రం సమర్పిస్తున్నట్లు తెలిపారుమస్జీద్ కమిటీల ప్రతినిధులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం తో ఇటీవల పదవులు కోల్పోయిన చైర్మన్ వైస గతంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్లిం మైనార్టీ లకు కేటాయించిందని అన్నారు జనాభా ప్రాతిపదికన మున్సిపాలిటీల్లో జరిగే అన్ని నిర్ణయాల్లో మైనార్టీల పాత్ర ఉండేలా దాని వల్ల ఆ వర్గానికి సంబంధించిన సమస్యలు పరిష్కారం అయ్యేలా కేటాయించారన్నారు అధికారం లో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాబట్టి అదే విధానంను కొనసాగిస్తూ మైనార్టీ లకు వైస్ చైర్మన్ పదవి కేటాయించాలనిఖానాపూర్ మైనార్టీ సంఘాలైన ముస్లిం జె ఏ సి అలాగే ముస్లిం ఎం డి సి మజ్జిద్ కమిటిలుకొరారుఈ కార్యక్రమంలో జామ మస్జీద్ కమిటీ ప్రతినిధి మునవర్ అహ్మద్ ఖాన్, మోహమ్మదీయా మస్జీద్ కమిటీ అధ్యక్షులు బషీర్ అహ్మద్, మదిన మస్జీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఫహీం, కరీం కాలనీ మస్జీద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ సత్తార్, అర్ఫాత్ కాలనీ మస్జీద్ ప్రతినిధి షౌకత్ పాషా,ఖదీమ్ మస్జీద్ కమిటీ అధ్యక్షులు ఆమెర్, మస్జీద్ కమిటీల ప్రతినిధులు అబ్దుల్ గని, వాసే ఖాన్,సయ్యద్ అయ్యుబ్,తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన యువ ఎమ్మెల్యే లాస్యకు బిఆర్ఎస్ పార్టీ ఘన నివాళి




ఖానాపూర్ ఫిబ్రవరి 24(తరణం బ్యూరో) ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందిన లాస్య నందిత యువ ఎమ్మెల్యే కు ఘన నివాళులు అర్పించారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో స్థానిక తెలంగాణ తల్లి టిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతురాలు చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ నివాళులర్పించారు లాస్య మృతి పార్టీకి తీరని లోటని మండల పార్టీ అధ్యక్షులు రాజ గంగన్న అన్నారు మరణించిన తండ్రి మాజీ ఎమ్మెల్యే ఆశయాలని తీర్చాలని కోరికతో రాజకీయాల్లోకి వచ్చిన నందిత రోడ్డు యాక్సిడెంట్ లో మృతి చెందడం బాధాకరమని పార్టీ నాయకులు రాథోడ్ రాము నాయక్ బీసీ రాజన్న రమేష్ కొక్కుల ప్రదీప్ మహేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ కలీం ఇర్ఫాన్ మండల పరిషత్ వైస్ ఎంపీపీ వాల్ సింగ్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ శ్రవణ్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు

# సమయపాలన పాటించాలి 10కి 47, ఇంటర్ కు23 సెంటర్లు పరీక్షల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ ఆశిష్ సంగ్వాణ్ సమావేశం






నిర్మల్ ఫిబ్రవరి 24(తరణం బ్యూరో) పరీక్షలకు హాజరైన విద్యార్థులు సమయపాలన పాటించాలని ఇతరులతో సమస్యల పట్ల అధికారులతో పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ జిల్లా లోజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి ఆయన పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలపై చీఫ్ సూపెరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రశాంత వాతావరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 23 కేంద్రాలలో 13345 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని అన్నారు. అలాగే మార్చి 18 నుండి ఏప్రిల్ 02 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని, ఇందుకోసం జిల్లాలో 47 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి కేంద్రంలో సి.సి.కేమేరాల నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. మారుమూల గ్రామాలనుండి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయా రూట్లలో అవసరమైన బస్ లను నడపాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించాలని, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు పరీక్షా సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, అలాగే పరీక్షా సమయం పూర్తి అయినా తరువాతనే విద్యార్థులను బయటకు పంపాలన్నారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాలలో అనుమతించరాదనీ సూచించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలనీ ఆదేశించారు. పటిష్ట బందోబస్తు మధ్యన ప్రశ్న, జావాబు పత్రాలను సంబంధిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పరీక్షా సమయాలలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలనీ అన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటుచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్షలను నిర్వహించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ గంగయ్య, ఆర్డీఓలు రత్నకల్యాణి, కోమల్ రెడ్డి, డి.ఐ.ఓ పరశురామ్, చీఫ్ సూపెరింటెండెంట్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలకు పగడ్బందీ చర్యలు జిల్లా కలెక్టర్ ఎస్పీ సమీక్ష



నిర్మల్ ఫిబ్రవరి 24(తరణం బ్యూరో) త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిలతో కలిసి జిల్లాలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, పాల్గొనగా పరీక్ష సెంటర్లలో వసతులతో పాటు ఇతర ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ సహకరించాలని ఎస్పి జానకితో కలెక్టర్ ఆశిష్ అన్నారు విద్యార్థుల రద్దీ తో పాటు ఎలాంటి సమస్యలు తావివ్వకుండా శాంతి పద్ధతిని పరిరక్షిస్తామని ఎస్పీ అన్నారు విద్యాధికారులు పాఠశాల సిబ్బంది సెంటర్లను ఏర్పాటు చేయడంలో శ్రద్ధ వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..జగదీష్ గౌడ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువుల అన్యాక్రాంతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి డివిజన్ అభివృదే ధ్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తాం అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. శనివారం అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, శ్రీరాం నగర్, కృష్ణ వేణి కాలనీ, సాయి ప్రశాంత్ నగర్ కాలనీ, ఇంద్రహిల్స్ లో నెలకొన్న వాటర్, డ్రైనేజ్, రోడ్, వీధి స్తంభాల సమస్యలపై స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రశాంతి, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, నాయకులు మనెపల్లి సాంబశివరావు, ప్రభాకర్, రూబెన్ గోపాల్, లింగం, సంగారెడ్డి, సుధాకర్, సుధీర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వరిక్షేత్ర పర్యటన



ఖానాపూర్ ఫిబ్రవరి 24(తరణం బ్యూరో)ఖానాపూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల మస్కాపూర్ విద్యార్థిని, విద్యార్థులు ,ఈరోజు 4వ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా గ్రామంలోని పొలంలో వరి క్షేత్ర పర్యటన చేశారు పైరు,పెరుగుదల గురించి, మరియు ఫామ్ ఆయిల్, పంట గురించి విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా వివరించడం జరిగింది. పంట పొలంను, ఫామ్ ఆయిల్ తోటను పిల్లలు చక్కగా పరిశీలించారు, అర్థంచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మేకల లింగమూర్తి, ఉపాధ్యాయుడు పరాంకుశం మురళీధర్, ప్రవళిక,మానస , శ్రీజ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పటేల్ శ్రీ కృష్ణ ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా శ్రీ కృష్ణ యూత్ సభ్యులు కృషి

## శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం శ్రీ కృష్ణ యూత్ అధ్యక్షులు అభిషేక్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాయదుర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి మహిళలకు చీరలు, యువకులకు క్రికెట్ కిట్లను సీనియర్ నాయకులు మూల వెంకటేష్ గౌడ్, యువ నాయకులు పట్నం రినీష్ రెడ్డి లతో కలిసి పంపిణీ చేసిన వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువతను మంచి మార్గంలో నడిపేందుకు, సమాజానికి ఉపయోగపడే విధంగా శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎల్లవుడు ముందుకు సాగుతున్నారని, గత 23సంవత్సరాలుగా ఎన్నో సేవ కార్యక్రమాలతో ముందుకు సాగుతునందుకు యువతకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో యువతను ప్రోత్సహించే విధంగా ఎన్నో స్పోర్ట్ మీట్ కార్యక్రమాలను నిర్వహించడం జరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్, రోహిత్ గౌడ్, హారతీశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ని బాధితునీకి అందజేసిన వేణుగోపాల్ రెడ్డి



రాజంపేట.ఫిబ్రవరి.24 (తరణం ప్రతినిధి) రాజంపేట మండల పరిధిలోని సీతారామపురం గ్రామానికి చెందిన కోడూరు శివ కుమారుడు కోడూరు మంజునాథ్ కి లివర్ ట్రాన్స్‌ప్లేంటేషన్ కు కోసం రూ. 17,00,000 లక్షల ఎల్ ఓ సి ని రాజంపేట ఎంపీ పి.వి మిథున్ రెడ్డి సహకారం తొ మంజూరు చేయించటం జరిగినదనీ, ఎల్ ఓ సి చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందచేసిన ఏపీఐఐసి డైరెక్టర్ తంబెల వేణుగోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా తంబెల్ల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉపయోగ పడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎంతోమందిని ఆదుకోవడం జరుగుతుంది అన్నారు

# బిజెపి కార్యాలయంలో లాభార్తి సంపర్క్ అభియాన్



రాజంపేట.ఫిబ్రవరి.24 (తరణం ప్రతినిధి)రాజంపేట బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో లాభార్తి సంపర్క అభ్యన్ కార్యక్రమం కు సంబంధించి కార్యశాల నిర్వహించడం జరిగిందనీ భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వై సురేష్ రాజు , రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం మనం ప్రజల్లోకి పోయి వారికి అవగాహన కల్పించడానికి ఎంతో దోహదపడుతుంది అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన అంశాలపై వివరించారు .అదేవిధంగా నూతనంగా నియమించబడిన మండల అధ్యక్షులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ జగదీష్ స్వామి, కో కన్వీనర్ అరిగే రాంప్రసాద్ ,మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రవర్తి సంపత్ అభియాన్, కో కన్వీనర్ డాక్టర్ కే బి. నాగిరెడ్డి ,వెంకట్రామరాజు, జిల్లా కార్యదర్శులు సమ్మేట నరేందర్ రాజు, తోట శ్రీనివాస్, ధీరజ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

(మెదక్ జిల్లా) ఫిబ్రవరి 24 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శనివారం నాడు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు నర్సంపల్లి సేవాలాల్ టెంపుల్ వద్ద వార్డ్ మెంబర్ రాములు నాయక్ ఆధ్వర్యంలో సిసి రోడ్ కి దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాసరావు రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు నర్సంపల్లి సీసీ రోడ్డు నార్సింగి గోదాం పెండింగ్ వర్క్ నార్సింగి రైస్ మిల్ నుండి ఎస్సీ కాలనీ వెళ్లే రోడ్డు సిసి రోడ్డు నిర్మాణం పెద్దమ్మ టెంపుల్ వెళ్లే రోడ్డు సిసి రోడ్డు నిర్మాణం కాంగ్రెస్ దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ 9 సంవత్సరాల హయాంలోకాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను వదిలిపెట్టేసారని పేర్కొన్నారు మళ్ళీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరిగి వాటన్నిటికీ పునర్ ప్రారంభిస్తున్నామని అన్నారు పెండింగ్ వరకు ఒక కోటి 30 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమం చేపట్టం చేపట్టామని పేర్కొన్నారు అనంతరం నార్సింగి గచ్చుబా యి మైసమ్మ గల్లి కి సిసి అండర్ డ్రైనేజీ వేయిస్తానని హామీ ఇచ్చారు అక్కడినుండి నేరుగా సబ్‌స్టేషన్కు వెళ్లి అక్కడున్న సిబ్బందితో కరెంటు వేళలను అడిగి తెలుసుకున్నారు రికార్డు పరిశీలించారు విద్యుత్



ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. గోవర్ధన్. సంకాపూర్ కేశవులు. వినోద్. శ్రీనివాస్ రెడ్డి. బాచి స్వామి. సుధాకర్. శంకర్ నాయక్. చేగుంట కాంగ్రెస్ నాయకులు వెంగళరావు. అంజా గౌడ్. సాబీర్. హరి ప్రసాద్. భాస్కర్. వడ్ల నవీన్.

# క్లిష్టమైన పోలింగ్ స్టేషన్ గుర్తింపుపై సైబరాబాద్ పోలీస్ అధికారులు సిబ్బందికి శిక్షణ

## సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలో రాబోయే ఎన్నికలకు సంబంధించి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన సమావేశ మందిరంలో శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, వివిధ పోలీస్ సెక్టార్ ఆఫీసర్లతో శిక్షణా సమావేశాన్ని ఏర్పాటు చేశారు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి. హౌస్ ఆఫ్ పార్లమెంట్ (లోక్-సభ) -2024.శిక్షణ సెషన్ అంశాలనురెవెన్యూ డిపార్ట్‌మెంట్ సెక్టార్ అధికారులతో సమన్వయంతో సెక్టార్ పోలీసు అధికారులు క్లిష్టమైన పోలింగ్ స్టేషన్‌లను గుర్తించడం, క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లకు కారణాలు, డీఈఓ కి నివేదికలు పంపడానికి గమనించాల్సిన పాయింట్ల వివరాలు తెలియజేయాలి.విశ్వాసాన్ని పెంపొందించే చర్యలు తమ ఓటు వేయడానికి సాధారణ ప్రజలలో విశ్వాసాన్ని తెలియజేయాలి.సైబరాబాద్ పరిమితులలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, భాగస్వామ్య, ప్రాప్యత, సమ్మిళిత, సురక్షితమైన ఎన్నికలను నిర్వహించడానికి తీసుకోవలసిన



చర్యలు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో బలగాల మోహరింపు. ఈ సమావేశంలో వివిధ పోలీస్ స్టేషన్ ల నుండి మొత్తం 18 మంది ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, 85 సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు (ఎస్ పి ఓలు), తదితరులు పాల్గొన్నారు..

# మానవతా నూతన బాడీ ఫ్రీజర్ ను ప్రారంభించిన మాజీ రెస్కో చైర్మన్ సదిపిరాళ్ల కృష్ణారెడ్డి

లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 24 తరణం విలేఖరి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు నలంద హై స్కూల్ నందు సాయంత్రం నాలుగు గంటల సమయంలో నూతన బాడీ ఫ్రీజర్ ను ప్రారంభించిన మాజీ రెస్కో చైర్మన్ సదిపిరాళ్ల.కృష్ణారెడ్డి గారు, ఈ కార్య క్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు సహదేవ రెడ్డి, వై ప్రసాద్ యాదవ్ , చైర్మన్ ఏఎస్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మానవతా రాష్ట్ర ఆవిర్భవగురించి సేవలు గురించి తెలియజేసారు, అధ్యక్షుడు వివి రమణారావు , కార్యదర్శి రాముడు , అధికారి పి.రవిశంకర్ జిల్లా కార్యవర్గ సభ్యులులిఆరే. శివయ్య,బేతాపురం రామాంజనేయులు, ఇ.వి.చైతన్య రెడ్డి, కొలిమి పక్కెరయ్య, శ్రీ సాయి చరణ్ యాదవ్, శ్రీ రాములు సమావేశం లో మానవతా సేవలుఅభిన%శీ%దనియమన్నారు. అనంతరం అందరూ 2024 మానవతా డైరెక్టరీ ని ఆవిష్కారించారు.ఫ్రిజర్ దాతలుక్రి. శే.సదిపిరాళ్ల . నాగ బసిరెడ్డి, (రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్)క్రి. శే.సదిపిరాళ్ల సాకేత్ రెడ్డి వారి జ్ఞాపకార్థం సదిపిరాళ్ళ వారి కుటుంబ సభ్యులు ఇచ్చారుపొత్తుకూరుపల్లి, రామాపురం మండలం.అన్నమయ్య జిల్లా. వారి కుటుంబ సభ్యులు మాజీ రెస్కో చైర్మన్ సదిపిరాళ్ల కృష్ణారెడ్డి గారు ఫ్రిజర్ ప్రారంభించారు.కృష్ణారెడ్డి




మాట్లాడుతూ త్వరలో లక్కీరెడ్డిపల్లి లో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామన్నారు. మానవతా కు ఎలాంటి సహాయం కావాలన్నా మా కుటుంబమం చేస్తామన్నారు.మానవతా తరుపున కృష్ణారెడ్డి ని ఘనంగా సన్మానించారు.

# బిజెపి ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ జయంతి

రాజంపేట.ఫిబ్రవరి.24 (తరణం ప్రతినిధి) నేడు రాజంపేట మండలం హత్యరాల అరుంధతి వాడలో బీజేపీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కవి సన్యాసి సంఘసంస్కర్త శ్రీ సంత్ రవిదాస్ 647 వ జయంతి సందర్భంగా స్థానిక గ్రామస్తులతో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తిసంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ జయంతిసందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది అన్నారు.చెప్పులు కుట్టే చమర్ కులం లో మాఘ పౌర్ణమి రోజున,కాశీ వద్ద సీర్ గోవర్ధన పురంలో జన్మించి,బాల్యం నుండే భక్తుడై,బ్రాహ్మణుడు అయిన రామానందుడి శిష్యుడై,కృష్ణ భక్తురాలు మీరాబాయి, చిత్తోడ్ రాణి, కాశీ రాజులకు గురువై,కబీర్ సమకాలికుడై,నిర్గుణ భక్తిలో మునిగినసంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ ప్రవచించిన సూక్తులు అందరికి మార్గదర్శకాలు అవుతాయన్నారు.రామ నామంతో నిండిన మనసులో, రాముడే నివసిస్తాడనీ,ఆ నామం లో అద్భుతమైన శక్తి దాగి వుందనీ,ఆ శక్తికి క్రోధం, కోరికలు కూడా దగ్ధమవుతాయన్నారు.జన్మతో ఉచ్చ, నీచ భావాలు జనించవనీ,చేసే పనులతోనే అవి ఏర్పడుతాయన్నారు.ఫలితాలు ఆశించకుండా పనులు చెయ్,అలా చేయటం మాత్రమే నీ ధర్మం అని,మనుష్యులను కులాలుగా చూస్తూ రంధ్రాన్వేషణ చేస్తూ పోతే, పొందే లాభం



ఏమీ లేదనీ ,చివరికి మానవత్వం కనుమరుగయ్యే అవకాశం ఉంటుందన్నారు.హరి నామాన్ని వదలి కొందరు అటూ ఇటూ వ్యర్థంగా తిరుగుతూ ఉంటే, వారికీ నరకం ఖాయం అన్నారు.మనసు పవిత్రంగా ఉంటే, గంగ నీరు కూడా మన లోకి తానంతట ఇలాంటి అనేక సూక్తులు ప్రజలకు తీసుకెళ్లి ప్రజలను అట ఆధ్యాత్మిక వైపు సామాజిక రుగ్మతల నుంచి బయటపడే విధంగా పోరాడిన సంఘసంస్కర్త గొప్ప ఆధ్యాత్మిక కవి అని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. హరిప్రసాద్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ ,బిజెపి పార్లమెంటు నాయకులు తోట నగేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే. నాగరాజు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం బిజెపి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వారందరికీ కరపత్రాలు పంపిణీ చేసి వివరించడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలో సినాప్స్ స్ సాఫ్ట్ వేర్ సంస్థ సహకారంతో మూడు తరగతి గదులను నిర్మాణం

## ప్రారంభించిన..ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు సినాప్సిస్ సాఫ్ట్ వేర్ సంస్థ వారి సౌజన్యంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థ, మూడు అదనపు తరగతుల గదులు, సైన్స్ లాబ్ పరికరాలు, గ్రీన్ బోర్డ్ లను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ..సినాప్సిస్ సంస్థ వారు పేద విద్యార్థులకు, పేద ప్రజలకు సామజిక సేవ కార్యక్రమాలు చేయడం చాల అభినందనీయమని సమాజము కోసం ఎదో చేయాలనే తపన వలన సమాజ హితం సమాజ సేవలు చేయడం చాల గొప్ప విషయం అని, సినాప్సిస్ ఓదార్యం చాలా గొప్పది అని, ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుడదనే ఉద్దేశ్యంతో సినాప్సిస్ సంస్థ వారు ఎంతో ఔదార్యంతో పేద విద్యార్థులకు మేలు కలిగే విధంగా శనివారం పాఠశాల ప్రాంగణంలో సోలార్ వ్యవస్థను మూడు అదనపు తరగతుల గదుల నిర్మాణం చేపట్టడం జరిగినది అని, సైన్స్ ల్యాబ్ పరికరాలు, అన్ని తరగతి గదులలో కొత్త గ్రీన్ బోర్డు లు ఏర్పాటు చేయడం, వితరణ గా ఇవ్వడం చాలా గొప్ప విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. వీటిని చక్కగా సద్వినియోగ పర్చుకొని మంచిగా చదివి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా సినాప్సిస్ సంస్త వారు ఎంతో సహృదయంతో, సామాజిక దృక్పథంతో సీఎస్ ఆర్ ఫండ్ కింద పేద విద్యార్థులకు చక్కటి మౌలిక వసతులు వితరణ ఇవ్వడం చాలా గొప్ప విషయం అని, వారి ఉదరత కు చాలా అభినందనియం అని, ఎమ్మెల్యే గాంధీ సినాప్సిస్ సంస్థ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరు సమాజం కొరకు చేయూతనందించాలని తెలియచేసారు. నాయకులు తమ ప్రాంత పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు ఎదో ఒక రూపంలో సహాయం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపు నిచ్చారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సినాప్సిస్ సంస్థ సైట్ డైరెక్టర్ నరేంద్ర, సీనియర్ మేనజర్ నర్సింహ, నిర్మాణ్ సంస్థ కో ఆర్డినేటర్ అనురాధ, భార్గవ రామ్, భగవాన్, ప్రధానో పాధ్యాయురాలు వసుంధర దేవి, ఉపాధ్యాయులు, బాల్ రెడ్డి, మదన్ మోహన్ సత్యనారాయణరావు, వీణ, గౌసియా, మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీఎస్ ఎన్ కిరణ్ యాదవ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్, చంద్రిక ప్రసాద్, మహేందర్ ముదిరాజ్, మహమ్మద్ ఖాజా, స్వరూప, ముజీబ్, రోషన్, తిమ్మరాజు, శ్రీ శైలం, రామకృష్ణ, గోల్కొండ రాజు, సాయి, శివ ముదిరాజ్, నరేష్ , చిరు, బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.

# దత్తత గ్రామంలో చెత్తను తొలగిస్తున్న విద్యార్థులు




(విశాఖపట్నం.ఫిబ్రవరి24, తరణం ప్రతినిధి)డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా విద్యార్థులు శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో దత్తత తీసుకున్న పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం ఏరివేసారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంటారని ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు, ఉర్దూ కవి పఠాన్ మహమ్మద్ ఖాన్ సాహితీ సేవలు ప్రశంసనీయం.



మదనపల్లె ఫిబ్రవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి ) :ఉపాధ్యాయుడు, ఉర్దూ కవి పఠాన్ మహమ్మద్ ఖాన్ సాహితీ సేవలు ప్రశంస నీయమని హజరత్ ఖాజాపీర్ మస్తాన్ వలి దర్గా కమిటీ ప్రతినిధులు సందాని, మహమ్మద్ గౌస్, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ ఆఘా మొహియొద్దీన్ లు అన్నారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకువాల్మీకిపురంలోని ఖాజాపీర్ మస్తాన్ వలి దర్గా

ఉరుసు మహోత్సవాలలో భాగంగా అఖిలభారత ఉర్దూ కవి సమ్మేళనం నిర్వహించారు. కవీ సమ్మేళనంలో మహా ప్రవక్త హజరత్ మహమ్మద్ పై నాత్ కవిత దానం చేసిన మహమ్మద్ ఖాన్ కు దర్గా కమిటీ ప్రతినిధులు దుశ్శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ భాషాభివృద్ధి కి కృషి చేస్తున్న మహమ్మద్ ఖాన్ సాహితీ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ కవులు, భాషాభిమానులు, అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన ఉమ్మడి మైదుకూరు నియోజకవర్గ అభ్యర్థిగా పుట్టా సుధాకర్ యాదవ్ పేరు ఖరారు

### - సంబరాల్లో మునిగి తేలిని పార్టీ శ్రేణులు



బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 24(తరణం విలేఖరి) టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థుల మొదటి జాబితాలో మైదుకూరు నియోజకవర్గం నుండి పుట్టా సుధాకర్ యాదవ్ పేరును ప్రకటించడంతో బి.మఠం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజవర్గ అభివృద్ధికై సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి

### - పుట్టా



బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 24(తరణం విలేఖరి) : మైదుకూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తూ మీ అందరికీ నిరంతరం అందుబాటులో ఉంటూ మైదుకూరు నియోజకవర్గానికి ఎనలేని సేవలు చేస్తూ అభివృద్ధి పనులకు ఎంతగానో శ్రీకారం చుడుతూ ముందుకు సాగుతానన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించాలని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విన్నవించారు.

# రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలి....

### .... జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

అన్నమయ్య ఫిబ్రవరి24 (తరణం బ్యూరో)రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం సాధారణ ఎన్నికలు - 2024, ఓటర్ల జాబితా, సున్నితమైన, అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలపై, ఓటర్ల జాబితాలో, ఎన్నికలకు సంబంధించిన ఇతర ఏ అంశాల పైన, ఏవైనా ఫిర్యాదులు చేస్తే వాటిని త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలన్నారు. జిల్లాస్థాయిలో ఎన్నికలకు సంబంధించిన నోడల్ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, మండల స్థాయిలో కూడా శిక్షణ తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించిన ఆర్వోలకు, తాసిల్దారులకు గత రెండు వారాలు శిక్షణ పూర్తయిందని తెలిపారు. కౌంటింగ్ హాల్స్ పై వచ్చే వారంలో సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ సమీక్ష



సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్వోలు, ఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాలను ప్రోత్సహించడానికి వైయస్సార్ ఆసరా.

### పారదర్శక వాలంటీర్లు సేవల కు వందనం.

### వైకాపా నేతలు.

మదనపల్లె ఫిబ్రవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లి మండలంలో 4వ విడత వైయస్సార్ ఆసరా మరియు వాలంటీర్లకు వందనం కార్యక్రమాలు నిమ్మనపల్లి జడ్పీ హైస్కూల్ గ్రౌండ్ లో జరిగాయి. శనివారం జరిగిన ఈ కార్యక్రమాల కి మదనపల్లి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, ఏపీఎండిసి చైర్ పర్సన్ షమిమ్ అస్లాం, ఎంపిపి రెడ్డెమ్మ చంద్ర, వైస్ ఎంపిపి రమణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, మరియు సర్పంచు లు మదనపల్లి జడ్పిటిసి ఉదయ్ కుమార్, నిమ్మనపల్లి మండలం వైస్సార్సీపీ ఇంచార్జ్ సదాశివరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ మండల ఇంచార్జ్ రమణా రెడ్డి, ఎంపీపీ నరసింహులు, మండల వైస్సార్సీపీ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు లు హాజరయ్యారు. అదే విధంగా మదనపల్లి పట్టణం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈరోజు మదనపల్లి మండలం వైయస్సార్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మరియు నరేష్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని అక్క చెల్లెమ్మలకు ఆసరా కార్యక్రమం ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతొందని పేర్కొన్నారు. పొదుపు సంఘాల రుణాల కి సంబంధించి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చుతూ నాలుగవ విడత నగదు ను చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సేవలందిస్తున్న వాలంటీర్లను గుర్తించి ప్రతి సంవత్సరం వారిని మరింతగా ప్రోత్సహించడానికి సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాలను అందించి వారి సేవలను గౌరవించడం జరుగుతొందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న




నవరత్నాలు సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చడంలో వాలంటీర్లు సేవలు అభినందనీయమని కొనియాడారు. కావున రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఎంపీ మరియు ఎమ్మెల్యే అభ్యర్థులకు అండగా నిలిచి ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు, సచివాలయం , పంచాయతీ , రెవిన్యూ సిబ్బంది, వైయస్సార్ ఆసరా లబ్ధిదారులు, మహిళలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం వన్ స్టాప్ సెంటర్(సఖి)

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ -కం-సీనియర్ సివిల్ జడ్జి-ఎస్.బాబా ఫక్రుద్దీన్






కడప, ఫిబ్రవరి 24 (తరణం ప్రతినిధి ) కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి-ఎస్.బాబా ఫక్రుద్దీన్ కడప నగరం రిమ్స్ ఆవరణంలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ను(సఖి) విజిట్ చేశారు. ఆపదలో ఉన్న మహిళలు వన్ స్టాప్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఒకే చోట అనేక సేవలు కలవు అని అన్నారు. రిజిస్టర్స్ ను పరిశీలించారు. వన్ స్టాప్ సెంటర్లో అత్యవసర స్పందన, చట్టపరమైన సలహాలు, పోలీస్ సహాయం ,మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్స్, వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయి అని అన్నారు. గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు ,యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు , బాల్య వివాహాలు, కిడ్నాప్లు , సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు , వరకట్న మరణాలు వంటి సందర్భాలలో మహిళలు సంప్రదించవచ్చు అని అన్నారు. ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి వివరించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100, మహిళలకు 181 ఉమెన్ హెల్ప్ లైన్, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, 100 పోలీస్ హెల్ప్ లైన్ మొదలగు టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అశ్విని, విక్టిమ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ

(అనకాపల్లి.ఫిబ్రవరి24, తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి అభ్యర్థిగా అనకాపల్లి అసెంబ్లీ నుండి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ పేరు ఖరారైంది,24 అసెంబ్లీ సీట్లు మూడు ఎంపీ సీట్లు పొత్తులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జనసేనకు తెలుగుదేశం పార్టీ కేటాయించింది.అందులో భాగంగా శనివారం పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు ఉమ్మడిగా అభ్యర్థులను ప్రకటించారు,జనసేన నుండి ఐదుగురు అభ్యర్థులను ప్రకటించగా అందులో అనకాపల్లి నుండి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ పేరును పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు. ఆయన పేరును ప్రకటించారు దీంతో ఆయన అభిమానుల్లో సంబరాలు నెలకొన్నాయి అనకాపల్లిలో బాణాసంచా కాల్చారు.రామకృష్ణ. రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశారు ఒకసారి ఓటమి చెందినప్పటికీ రెండోసారి విజయం సాధించారు ఎమ్మెల్యేగా విజయం సాధించి వైయస్సార్ కాంగ్రెస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో మంత్రిగా వ్యవహరించారు అనంతరం మౌనంగా ఉండిపోయారు తిరిగి జనసేన పార్టీలో చేరారు ఆయనకు మొదటి జాబితాలోనే టికెట్ ఖరారు కావడం విశేషం,ఇక్కడ తెలుగుదేశం పార్టీ నుండి పీలా గోవింద,బుద్ధ నాగ జగదీష్,దాడి రత్నాకర్ పోటీ చేసేందుకు విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ పొత్తులోభాగంగా అనకాపల్లి ని జనసేనకు కేటాయించడంతో కొంగుతున్నారు.ఇప్పుడు వీరి నిర్ణయం ఎలా



ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది పొత్తు ధర్మాన్ని పాటించి వీరు పని చేస్తారా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది ఒకటి రెండు రోజుల్లో అనకాపల్లి రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయనేది స్పష్టత వచ్చే అవకాశం కూడా ఉంది ఏది ఏమైనా కొణతాల రామకృష్ణ పేరును ప్రకటించడం జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో ఆసక్తిని రేకెత్తించింది అనడంలో సందేహం లేదు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడారంగానికి పెద్ద పీట వేసి ప్రాధాన్యతనివ్వడం జరుగుతోంది

### రూ.38.74 లక్షలతో నూతనంగా ఏర్పాటుచేసిన బాస్కెట్ బాల్ కోర్టును, రూ. 117.47 లట్ నూతనంగా తయారుచేసిన షటిల్ బ్యాట్మెంటన్ కోర్టు లను ప్రారంభం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డి





కడప ఫిబ్రవరి,24 (తరణం బ్యూరో):- రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడా రంగానికి పెద్దపీట వేస్తూ, ప్రాధాన్యతనిస్తూ అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు.శనివారం స్థానిక మున్సిపల్ గ్రౌండ్ నందునూతనంగా ఏర్పాటు చేసిన బాస్కెట్ బాల్ కోర్టు, నూతనంగా తయారుచేసిన షటిల్ బ్యాట్మెంటన్ కోర్టు లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష మాట్లాడుతూ కడప నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని దుడ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కడప నగరాన్ని ఒక సుందర నగరంగా తీర్చిదిద్దాలని, ఒక క్లీన్, గ్రీన్ కడపగా తీర్చిదిద్దాలని ఓవరాల్ అభివృద్ధి కడపకు తీసుకురావాలని ఆలోచన చేసి క్రీడా రంగాన్ని కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాలుగా ఉన్న మున్సిపల్ స్టేడియం శిథిలావస్థకు వచ్చిందని, గతంలో అనేక ప్రభుత్వాలు వచ్చాయి కానీ క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయాలని ఏ కోశాన కూడా ఎవరు ఆలోచించలేదని అన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే ఒక క్రికెట్ స్టేడియం ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆనాడు క్రీడా రంగానికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆయన అకాల మరణం తర్వాత వచ్చిన పాలకులు గాని ప్రభుత్వాలు కానీ ఎవరు పట్టించుకోలేదని చెప్పారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పాటైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే కడపను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఆలోచన తోనే అడుగులు ముందుకు పడుతున్నాయని అన్నారు. అందులో కడప నగరంలో అనేక రోడ్డు విస్తరణ పనులు, ముఖ్య కూడలులు, పార్కుల అభివృద్ధి, స్టేడియంల అభివృద్ధి తదితరాలు ఎన్నో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ఈరోజు ఇండోర్ మరియు అవుట్ డోర్ స్టేడియంలో రూ.13 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు. కడప నగరం నుంచి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ప్రాతినిధ్యం వహించి వెళ్లడం జరిగిందని అన్నారు. క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేయడం జరుగుతోందని చెప్పారు. భవిష్యత్తులో జిల్లా నుండి మరింత మంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు.ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని అలాగే నగరాభివృద్ధిలో భాగంగా అనేక రోడ్డు విస్తరణ పనులు, పార్కులు అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని ఇది ఒక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వాలు అనేక విధాలుగా ఏ రంగానికి ప్రాధాన్యత ఇవ్వకుండా విస్మరించడం జరిగిందని అన్నారు.తొలుత రూ.38.74 లక్షలతో నూతనంగా ఏర్పాటుచేసిన బాస్కెట్ బాల్ కోర్టును, రూ. 117.47 లట్ నూతనంగా తయారుచేసిన షటిల్ బ్యాట్మెంటన్ కోర్టు లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డిలు శిలాఫలకాలను ఆవిష్కరించి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డిలతో పాటు మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, సాప్ డైరెక్టర్ డానియల్ ప్రదీప్, డి ఎస్ డి ఓ జగన్నాథరెడ్డి, మున్సిపల్ డి ఈ కరిముల్లా, స్థానిక కార్పొరేటర్ సూర్యనారాయణ రావు, ఇతర కార్పొరేటర్లు అజ్మతుల్లా ఖాన్ అరుణ్ బాబు రెడ్డి ప్రసాద్ రామచంద్రయ్య త్యాగరాజు మల్లికార్జున నాగేంద్ర ప్రసాద్ రాజశేఖర్ రెడ్డి నాయకులు తోట కృష్ణ జయ చంద్రారెడ్డి, రామ్మోహన్ శివ కేశవ సత్య తదితరులు పాల్గొన్నారు.

# కడప నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా ఆర్ మాధవి రెడ్డి




కడప ఫిబ్రవరి 24 (తరణం బ్యూరో)తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ అభ్యర్థిగా ఆర్ మాధవి రెడ్డిని అధిష్టానం ఎంపిక చేశారు. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ రామసుబ్బారెడ్డి ,లక్ష్మి దంపతుల కుమార్తె మాధవి రెడ్డి. కడప టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి భార్య, మామ కి"శే" రెడ్డప్ప గారి రాజగోపాల్ రెడ్డి ఆశయ సాధన కోసం రాజకీయంలోకి ప్రవేశించారు. టిడిపి ఇన్చార్జిగా అనేక మార్లు ప్రజలలోకి వెళ్లి వారి కష్టాలు తెలుసుకొని నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై ప్రతినిత్యం పోరాడుతున్నారు ప్రజల లో మమేకమై ప్రతిరోజు వారి సమస్యలకు అడిగి తెలుసుకుంటున్నారు. వైసీపీ పాలనలో జరుగుతున్న అక్రమాలను ఏరోజుకారోజు అధికారుల దృష్టికి తీసుకు వెళు న్నారు. అధికార పార్టీ నాయకులు వేలకోట్లు సంపాదించుకుంటున్నారు కానీ కడప అభివృద్ధిని గాలికి వదిలేసారని మహిళలకు రక్షణ లేకుండా పోతుందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు విడుదల చేసిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటానని కడపను అభివృద్ధి బాటలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.నిరుద్యోగులతో ముఖాముఖి నిర్వహించి నిరుద్యోగుల సమస్యలను తెలుసుకున్నారు.నగరంలో సందు సందులో తిరిగి వైసిపి నాయకులను ప్రజలను తెలుగుదేశం పార్టీలో చేర్పించడంలో సఫలమయ్యారు.

# ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం

### - బూ కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలి
### -సి పి ఐ. ఎం ఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు జి రమణయ్య



రాయచోటి ఫిబ్రవరి 24 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి చుట్టూ పక్కల ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా దారులకు దారా దత్తం చేసిన రెవిన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం స్థానిక.రాయచోటి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రెవెన్యూ అధికారులు బూ కబ్జా దారులకు కొమ్ము కాస్తున్నారు అని అన్నారు. మాసాపేట గ్రామం సర్వే నెంబర్ 1. లో రెండు ఎకరాలు. అధికార పార్టీ నాయకులు బినామీ పేర్లతో వ్రాయించుకున్నారని అన్నారు. బిజిలి గుట్ట రవల గుట్ట ల ల్లో కోట్లు ఆస్తి గల భూములు కబ్జా కు గురైందని అన్నారు. రెవెన్యూ అధికారుల అండదండలతో బూ కబ్జా దారులకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ పూసపాటి రమణ పెద్దన్న మేకల సుజాత తదితరులు పాల్గొన్నారు .

# నాచురల్ స్టార్ నాని పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

### -పద్మావతి గణేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
### -అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉప్పు శ్రీనివాసులు,
### -వైస్ ప్రెసిడెంట్ ఎస్. పి. సింగ్






కడప ఫిబ్రవరి 24 (తరణం సిటీ రిపోర్టర్ ) నాచురల్ స్టార్ నాని పుట్టినరోజు సందర్భంగా శనివారం నాడు కడప నానీ ఫ్యాన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కడప పద్మావతి గణేషన్ చారిటబుల్ ట్రస్ట్ వారు శ్రీశ్రీ గురుజి వాన ప్రస్తాశ్రయం నందు కేక్ కట్ చేసి నానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, వృద్ధులకు మంచి రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాని ఫ్యాన్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ నాచురల్ స్టార్ నాని గారి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటాం అని అన్నారు. నాని సినిమాలు కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరు చూడదగినటువంటివి గా ఉంటాయని అన్నారు . ఇలాంటి సినిమాలు మరెన్నో చేసి సినీ రంగంలో మగమహారాజుగా వెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాని ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉప్పు శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఎస్. పి. సింగ్, ట్రెజరర్ సూరిబాబు తరణం ఎడిటర్ ఆంజనేయ రెడ్డి ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు,నాని అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ సమర్థవంతంగా అమలు చేస్తున్నాం..!

### -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
### -అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా|| కె.ఎస్. జవహర్ రెడ్డి



కడప, ఫిబ్రవరి 24 (తరణం బ్యూరో)జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల సంసిద్ధతతో పాటు.. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రభుత్వ లక్ష్యం మేరకు.. సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు .శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి గ్రూప్-2 పరీక్ష ఏర్పాట్లు, రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్ , అసైన్డ్ భూములు, హౌస్ సైట్స్ నమోదు, హౌసింగ్- గృహ నిర్మాణం, పీ ఆర్డీ, ఎన్ఆర్ఈజీఎస్ - కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీరు, ప్రాధాన్యత భవనాలు, ఆరోగ్యం, వైద్యం , కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, తదితర అంశాలపై.. అన్ని జిల్లాల కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా|| కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సమావేశానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు, జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ జవహర్ రెడ్డితో మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలను జిల్లాలో సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేశామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలను మరోసారి తనిఖీ చేసి ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు.. అన్ని వసతులను, సాధారణ భద్రతా ఏర్పాట్లు, సదుపాయాలను సిద్ధం చేస్తున్నామన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది రోజువారీ నివేధికలను అందిస్తున్నామన్నారు. ప్రయారిటీ సెక్టార్ల వారీగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి వివరించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్, డ్వామా పీడిలు కృష్ణయ్య, యదుభూషన్ రెడ్డి, పీఆర్ ఎస్.ఈ. శ్రీనివాసులు రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. వీరన్న డిఎంహెచ్ఓ డా|| నాగరాజు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాండమైజేషన్ ట్రయల్ రన్..

### -డ్రైరన్ లో భాగంగా ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు ర్యాండమైజేషన్ ద్వారా విధుల కేటాయింపు



కడప, ఫిబ్రవరి 24 (తరణం బ్యూరో)ఎన్నికల విధుల్లో పాల్గొనే ఆర్.ఓ.లు (రిటర్నింగ్ అధికారులు), ఏఆర్వోలకు ర్యాండమైజేషన్ ప్రకారం ఆయా నియోజకవర్గాలు, మండలాల పోలింగ్ స్టేషన్లకు లోకేషన్ల వారీగా విధులను కేటాయించే ట్రయిల్ రాన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు నిర్వహించారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల ప్రకారం శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ఎన్.ఐ.సి. కేంద్రంలో

ఉదయం, మధ్యాహ్నం నిర్వహించిన మొదటి, రెండవ దశలలో ట్రయిల్ రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు.. జేసీ జి.గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్ఓలు, ఏఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.